# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | బుధవారం, 06 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 153 | పేజీలు 08 | వెల : 6/-


## మీడియా అకాడమీలో అవకతవకలు

**కోట్లాది రూపాయలు మింగేసిన పెద్దలు**

**విచారణ చేపట్టాలని ధర్నా చేసిన పాత్రికేయులు**

**అల్లం పేరును అడ్డం పెట్టుకుని కొలువుల దందా చేపట్టి కోట్లాది రూపాయలు దండుకున్న దళారులు**

**విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి**



టైమ్స్ ఆఫ్ వార్త ఎడిటర్ గూడూరు జనార్ధన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల పరిస్థితి దారుణంగా ఉన్న విషయం తెలిసిందే. వారి బాగోగులను పట్టించుకున్న నాథుడు లేక అరిగోసపడ్డారు. మీడియా అకాడమీ ఛైర్మెన్‌గా సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణ నియమితులైతే తమ బతుకులు బాగుపడతాయని ఆశించిన జర్నలిస్టులకు నిరాశే ఎదురైంది. కేవలం పదవులు తీసుకుని పాత్రికేయుల సమస్యలను గాలి కొదిలేశారని అల్లం మీద పాత్రికేయుల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. అల్లం నారాయణని అడ్డంపెట్టుకుని కొందరు అనేక దందాలు చేసినట్లుగా ఆరోపణలున్నాయి. జర్నలిస్టుల సంక్షేమానికి ఉపయోగించాల్సిన నిధులు కూడా దుర్వినియోగం అయినట్లుగా ప్రచారం జరుగుతోంది. సోమవారం ఐఎండ్‌పిఆర్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించి వెంటనే మీడియా అకాడమీ పదవుల నుంచి దిగిపోవాలని డిమాండ్ చేసినట్లుగా తెలుస్తోంది. మీడియా అకాడమీలో జరిగిన అవకతవకలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు పాత్రికేయులు ఈ సందర్భంగా కోరుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీడియా అకాడమీలో జరిగిన అన్ని అవకతవకలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు సీనియర్ పాత్రికేయులు అంటున్నారు. పాత్రికేయుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా కేవలం పదవిని అనుభవించి ప్రభుత్వానికి కొమ్ముకాసిన మీడియా అకాడమీ పదవుల్లో కొనసాగుతున్న పెద్దలు వెంటనే తమ పదవులకు రాజీనామాలు చేయాలని పలువురు పాత్రికేయులు అంటున్నారు. అల్లం నారాయణ పేరును అడ్డంపెట్టుకుని కొందరు జర్నలిస్టులు పెద్ద ఎత్తున కొలువుల దందా చేసినట్లుగా తెలుస్తోంది. ఉద్యోగాలు ఇప్పిస్తామని కోట్లాది రూపాయలు దండుకున్నట్లుగా ఆరోపణలున్నాయి. ఇన్నాళ్ళు ప్రభుత్వ అండదండలు ఉండటంతో బాధితులు న్యాయం కోసం రోడ్డెక్కలేకపోయారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం చేయాలంటూ ఉద్యోగాల కోసం డబ్బులిచ్చి మోసపోయిన బాధితులు మథనపడుతున్నట్లుగా తెలుస్తోంది. ఈ విషయంలో బాధితులు బయటకొస్తే ఈ కుంభకోణం మొత్తం బయటపడే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తం మీద మీడియా అకాడమీలో నెలకొన్న అవకతవకలపై కొత్త ప్రభుత్వమైనా విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటుందా? లేక లాబీయింగ్‌లకు లొంగి దొంగలను వదిలేస్తుందా? అనేది తేలాల్సి ఉన్నది.

**లిఅవకతవకలపై విచారణ చేపట్టాలి**

**డిజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి**



తెలంగాణ మీడియా అకాడమీలో నిధుల గోల్‌మాల్‌పై వస్తున్న ఆరోపణలపై కొత్త ప్రభుత్వం చర్యలు చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణా రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పాత్రికేయుల బతుకులు బాగుపడతాయని ఆశిస్తే కొందరు పదవులు దక్కించుకుని ఆనక జర్నలిస్టులను నిండా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయుల సంక్షేమాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ లాబీయింగులకు పాల్పడి అనేక అవకతవకలకు పాల్పడి కోట్లాది రూపాయలను దోచుకున్నవారు ఎంతటివారినైనా ప్రభుత్వం పదవుల నుంచి తొలగించి శిక్షపడేలా చేయాలన్నారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే మీడియా అకాడమీతోపాటు సమాచారశాఖను పూర్తిగా ప్రక్షాళన చేసి రాష్ట్రంలో ఉన్న ప్రతీ జర్నలిస్టులకు న్యాయం దక్కేలా చూడాలన్నారు. పదేండ్లుగా జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలు అందక ఇటు సరియైన వేతనాలు లేక అరిగోసపడ్డారని ఇప్పటికైనా వారి సంక్షేమంపై ప్రభుత్వం ఎలాంటి వివక్షత, చిన్నా పెద్ద అనే తారతమ్యం లేకుండా దృష్టి నిలపాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

## నామినేటెడ్ పదవులకు కొనసాగుతున్న రాజీనామాలు

**చింతా ప్రభాకర్, రావుల శ్రీధర్ రెడ్డిలు రాజీనామా**



**హైదరాబాద్,డిసెబర్5 :** తెలంగాణలో నామినేటెడ్ పదవులకు రాజీ నామాలు కొనసాగుతున్నాయి. తాజాగా రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి మంగళవారం చింతా ప్రభాకర్ రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపారు. మొన్నటి ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చింతా ప్రభాకర్ గెలుపొందారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ల చైర్మన్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర విద్యా, సంక్షేమం మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి రావుల శ్రీధర్ రెడ్డి రాజీనామా చేశారు. మంగళవారం తన రాజీనామా లేఖను చీఫ్ సెక్రటరీ శాంతికుమారికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు 21 నెలలు పాటు టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ సంస్థ ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండేళ్లలో రాష్ట్రంలో అనేక విద్యాలయాలు, సంక్షేమ భవనాల నిర్మాణాలను భవిష్యత్ తరాలకు అందించడంలో సం స్థ ద్వారా చేసిన కృషి ఒక మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. అలాగే పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అన్ని సదుపాయాల నడుమ అందించాలనే సంకల్పంతో పుట్టిన కేసీఆర్ మానసపుత్రిక మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా వాటి పనుల పర్యవేక్షణ కోసం జిల్లాల పర్యటనలో జిల్లా స్థాయి ఉన్నతాధికారుల నుంచి మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులతో కలిసి పనిచేయడం ఒక మంచి అనుభవాన్ని మిగిల్చిందన్నారు. విధి నిర్వాహణలో తనకి అండగా ఉన్న కేటీఆర్ హరీశ్ రావు, సబితా ఇంద్రా రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## బాపట్ల వద్ద తీరం దాటిని మిచాంగ్

- తుఫాన్ ధాటికి నేలకొరిగిన చెట్లు
- కూలిన కరెంట్ స్తంభాలు..పలుచోట్ల విద్యుతు అంతరాయం
- కొట్టుకు పోయిన గుడిసెలు..నీటమునిగిన పంటలు
- తీరప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు
- వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

మిగతా 6లో..

## కాంగ్రెస్ సిఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డి



- సిఎల్‌పి నేతగా రేవంత్ పేరు ఖరారు చేసిన కాంగ్రెస్
- 7న సిఎంగా రేవంత్ ప్రమాణస్వీకారం
- మీడియా సమావేశంలో ప్రకటించిన కెసి వేణుగోపాల్
- ఉదయం నుంచి సిఎం పదవిపై వరుస భేటీలు..చర్చలు
- ఖర్గే, వేణుగోపాల్‌లతోతో డికె శివకుమార్ భేటీ
- కెసి వేణుగోపాల్‌లో ఉత్తమ్, భట్టిల చర్చ
- హైకమాండ్ పిలుపుతో హుటాహుటిన ఢిల్లీకి రేవంత్

**న్యూఢిల్లీ,డిసెబర్5 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ సీఎం అభ్యర్థిగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పేరును కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. సిఎల్‌పి నేతగా రేవంత్ పేరును కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ ప్రకటించారు. 7వ తేదీన రేవంత్ సిఎంగా ప్రమాణం చేస్తారని ప్రకటించారు. సిఎల్‌పి నేతగా రేవంత్‌ను ఎన్నుకున్నామని, అధిష్టానానికి అందిన నివేదకల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. సిఎల్‌పీ తీర్మానం మేరకు నిర్ణయించామని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో రేవంత్ బాగా పనిచేశారని, కాంగ్రెస్ గెలుపునకు దోహదపడ్డారని అన్నారు. రేవంత్ ఓ డైనమిక్ లీడర్ అంటూ వేణుగోపాల్ తెలిపారు. ఢిల్లీలో మీడియా సమావేశంలో మాణజగం ఠాక్రే, డికె శివకుమార్ పాల్గొన్నారు. మంతరివర్గ కూర్పు తదితర విషయాలను రేపు ప్రకటిస్తామని అన్నారు. మరోవైపు అధిష్ఠానం పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాసేపటి క్రితమే గచ్చిబౌలిలోని హోటల్ ఎల్లా నుంచి ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు. అధిష్ఠానం నుంచి సీఎం పదవీపై స్పష్టమైన హామీ రావడంతోనే రేవంత్ ఢిల్లీ బయలు దేరి వెళ్లినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీ వెళ్లిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి అధికారం కైవసం చేసుకుంది. రేవంత్ ఢిల్లీ వెళ్లడంతో మంత్రివర్గ ఊహాగానాలకు తెరపడే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపోతే సిఎం ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై కాంగ్రెస్ కరసత్తు చేసింది. ఖర్గే నివాసంలో చర్చలు జరిగాయి. కెసి వేణుగోపాలు చర్చించారు. దీనిపై ఓనిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముఖ్యమంత్రి పదవికి పలువురు కీలక నేతలు పోటీపడ్డారు. సోమవారమే కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేస్తారని ప్రచారం జరిగింది. ఢిల్లీ వేదికగా మంగళవారం ఉదయం నుంచి వరుస భేటీలు సాగుతున్నాయి. మల్లికార్జున ఖర్గేతో రాహుల్ భేటీ అయ్యారు. తరవాత డికె శివకుమార్ కూడా భేటీ అయ్యారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు కొందరు ఢిల్లీకి చేరుకున్నారు. ఈ క్రమంలో సిఎం ఎవరన్నది ప్రకటించాల్సి ఉంది.

మిగతా 5లో..

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
06-12-2023



## దానగుణానికి కేరాఫ్ టీజేఆర్ దంపతులు

### రాజకీయ నేతలు, ప్రముఖుల నుంచి శుభాకాంక్షల వెల్లువ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మూడుముళ్ల బంధంతో ఒక్కట్కైన భార్యాభర్తల మధ్య అన్యోన్యత కలకాలం ఉండాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారు. అభిప్రాయాలు, అభిరుచులు ఇద్దరూ పంచుకుంటూ చిలకా గోరింకల్లా కలిసి మెలసి ఉండాలని ఆకాంక్షిస్తారు.ఇలాంటి అన్యోన్య దాంపత్యానికి చిరునామాగా,సరైన నిర్వచనంగా నిలుస్తున్నారు టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్‌రావు, ధామిని దంపతులు..!ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినా అక్షర యోధుడిగా,మానవతామూర్తిగా ఎంతో మందికి సేవలందిస్తున్న టీజేఆర్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖులు, రాజకీయ నాయకులు వారికి శు భాకాంక్షలు తెలియ జేశారు.ఆ దంపతులు గోల్డెన్,డైమండ్ జుబ్లీ వార్షి కోత్సవాలు కూడా జరుపు కోవాలని ఆకాంక్షించారు.సహజంగా ఇద్దరిలో ఎవరో ఒకరు దాన గుణం కలిగి వుంటారనీ, కానీ టీజేఆర్ దంపతు లిద్దరూ పెద్ద చేయిగల వారని, అందుకే వారిని ప్రతి ఒక్క కుటుంబం ఆదర్శంగా తీసు కోవాలని పలువురు అభిప్రాయం వెలిబుచ్చారు.

## కామారెడ్డి ఎమ్మెల్యేను సన్మానించిన గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

బిక్కనూరు మండలం రామేశ్వరం పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నర్సారెడ్డి మంగళవారం కామారెడ్డి ఎమ్మెల్యే కా టిపల్లి వెంకట రమణా రెడ్డిని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ మేరకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలల్లో అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన హర్షిని



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

బస్వాపూర్ గ్రామానికి చెందిన హర్షిని, రాష్ట్రస్థాయిలో జరిగిన కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారు. త్వరలో జరగనున్న జాతీయస్థాయి కరాటే పోటీలలో ఆమె పాల్గొంటారని కరాటే శిక్షకులు శ్రీకాంత్ తెలిపారు. ఇటీవల రాష్ట్ర రాజధానిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ఆమె పాల్గొని ప్రతిభ కనపరిచారు. అందులో గోల్డ్ మెడల్ సాధించగా జాతీయస్థాయిలో జరిగే పోటీలకు ఎంపికైనట్లు ఆయన వివరించారు.

## అదుపు తప్పిన ట్రాక్టర్.. ముగ్గురికి గాయాలు





టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొట్టడంతో ట్రాక్టర్ పై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బస్వాపూర్ గ్రామానికి చెందిన వంక నాని, రామస్వామి, పెద్ద మల్లారెడ్డి కి చెందిన ప్రదీ ప్ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అంబులెన్స్ లో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకెళ్లానని డాక్టర్ సూచించారు.

## బీర్కూర్ లో ఘనంగా ప్రపంచ నేల (మృత్తిక) దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

భూమి మీద ఉన్న సమస్త జీవరాశులకు మట్టి జీవనాధారం. మనుషులు తీసుకునే ఆహారంలో 95% శాతం మట్టి నుండే వస్తుంది. మిగతా 5% శాతం సముద్రాలు, నదులు మొదలైన వాటి నుండి లభిస్తుంది.ఇట్టి నేల దినోత్సవం సందర్భంగా మంగళవారం బీర్కూర్ రైతు వేదికలో ప్రత్యేక సమావేశాన్ని రైతులతో కలిసి సీనియర్ వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావణ్ కుమార్ నిర్వహించారు.వివరాల్లోకి వెళితే ప్రతి సంవత్సరం డిసెంబర్ 5వ తేదీన ప్రపంచ నేల లేదా మృత్తిక దినోత్సవం జరుపుతారు. ఈ కార్యక్రమంలో నేడు రైతులకు భూమి సంరక్షణ, సమతుల్యత, పరిరక్షణ మొదలగువాటిని వారికి అవగాహన కల్పించారు. పంటల దిగుబడి, వేసిన కృత్రిమ ఎరువుల యొక్క పోషకాలు, మరియు భూమిలో నిలువ యున్న పోషకాలు మొక్కకు అందండములో పూర్తిగా ఈ నేలనే ఉపయోగపడుతుంది.మనుషులకు రోగమ వచ్చినప్పుడు అది ఎలాంటి వ్యాధి, వాటి లక్షణాలను గుర్తించడానికి రక్త పరీక్ష చేసి ఎలా నిర్ధారిస్తారు, అలాగే నెలలో లభ్యా పోషకాలు తెలుసుకోవాలంటే మట్టి పరీక్ష చేస్తేనే తెలుస్తుందని తెలిపారు. వీటి ద్వారా ఎరువుల వినియోగ చేసి పంట పెట్టుబడి తగ్గించి దిగుబడి పెంచవచ్చని తెలిపారు. మట్టి నమువా ఎలా సేకరించాలి, ఎంత పరిమాణం తీసుకొని ల్యాబుకు పంపాలి, వాటి పరీక్ష నేల ఆరోగ్య పరీక్ష కార్డు ఆధారంగా ఎరువులు వినియోగం చేయాలని ఏఈఓ రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు బంధు ప్రతినిధులు, రైతులు, తదితరులు, పాల్గొన్నారు.

# అకాల వర్షం..అపార నష్టం..!





### తుఫాన్ ప్రభావంతో జిల్లాలో మోస్తరు వర్షాలు

### నెలకోరిగిన వరి పంట,తడిచిన ధాన్యం రాశులు..!

### వర్ష సూచనలతో తల్లడిల్లుతున్న అన్నదాత..!

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఆరు గాలం శ్రమించి పండించిన పంట చేతికందుతున్న వేళ కురిసిన అకాలవర్షం రైతుల వెన్ను విరిచింది.మహబూబాబాద్ జిల్లాలో పలుచోట్ల కోసిన వరి పంటలు నీట తడవగా గాలుల తాకిడికి పంట నేలనంటింది. ధాన్యం రాశులు వర్షానికి తడవకుండా ఉండేందుకు రైతులు అగచాట్లు పడుతున్నారు.ఆకస్మికంగా వర్షం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచి కురిసిన వర్షం రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది.జిల్లాలోని కురవి,డోర్నకల్, మరిపెడ, నర్సింహులపేట,నెల్లికుదురు,చిన్న గుడూరు,దంతాలపల్లి,పెద్ద గూడూరు, గంగారాం,తొర్రుర్, వంగర, సహా పలు మండలాల్లో వర్షం కురుస్తుంది.తుఫాన్ ప్రభావంతో వర్షం పడడంతో వరి రైతులకు శాపంగా మారింది.జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇంకా పలు ప్రాంతాల్లో కోసిన వరిపంట పొలాల్లోనే ఉండిపోయిం ది. ఆలస్యంగా వరినాట్లు వేసిన ప్రాంతాల్లో పంట మరో వా రంరోజుల్లో కోతకు వచ్చే దశలో ఉంది. ఇటువంటి తరుణం లో పడిన వర్షంతో కోసిన వరి పనులు వర్షపు నీటతడిచిపోయాయి.వర్షం ఇంతటితో తగ్గితే పర్వాలేదని లేకుంటే ధాన్యం రంగుమారే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు కోతకు సిద్ధంగా ఉ న్న వరిపంట నేలనంటింది. నేలకు వాలిన పంటపై వర్షం కురవడంతో పంట మొలకెత్తే అవకాశ ముందని రైతులు చెబుతున్నారు. దీనివల్ల దిగుబడులు తగ్గే అవకాశం ఉందని చెబు తున్నారు. ధాన్యం రాశులు తడవకుండా..వాతావరణంలో తరచూ జరుగుతున్న మార్పులు రైతులకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. రైతులు దీంతో సాధారణ పద్ధతిలో వరి పంటను కోతలు కోసి కుప్పలు వేసి నూర్పిళ్లు చేసే కన్నా నేరుగా వరికోత యంత్రాలతో మాసూళ్లు నిర్వ హిస్తున్నారు. దీనివల్ల సమయం ఆదా అవుతోంది. ఇలా వచ్చిన ధాన్యంలో తేమ ఎక్కువగా ఉండ డంతో ఆరబెట్టి విక్రయించా ల్సి వస్తోంది. ఇలా ఆరబెట్టిన ధాన్యం ఇప్పుడు వర్షానికి తడిచి పోయే ప్రమాదం ఉ ంది. ధాన్యం రాశులు తడవకుండా ప్లాస్టిక్ టార్పాలిన్లు, వేసినా అక్కడక్కడా తడవడంతో పూర్తిగా తడిచిపోకుండా కాపాడు కునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న హెచ్చరికలు వారిలో గుబులు రేపుతున్నాయి. ధాన్యం ఆరబెడదామని భావించినా ఎప్పుడు వర్షం పడుతుందో తెలియక టార్పాలిన్లు కప్పే ఉంచారు..

## ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్

సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బంది,ఆశ వర్కర్లు ప్రజలను అప్రమత్తం చేయాలని,మండల వైద్యాధి కారి యేమిమా సూచించారు. మంగళ వారం.స్థానిక ప్రభుత్వా సుపత్రి ఆవరణలో ఆశాడేను నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ.చలి కాలంలో వచ్చే వ్యాధుల పట్ల, ప్రజలకు అవ గాహన కల్పించా లన్నారు. కార్య క్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

## దూడలకు వరిగడ్డి వితరణ



టైమ్స్ ఆఫ్ వార్త–భిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్ర శివారులో ఉన్న సిద్ధ రామేశ్వర ఆలయంలో ఉన్న కోడెలకు, దూడల ఆహారానికి సంబంధించి మండలంలోని మల్లుపల్లి కి గ్రామానికిచెందిన డాక్టర్ సిద్ధారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ట్రాక్టర్ వరిగడ్డిని మంగళవారం వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వారిని అభినందించారు.

# అంగరంగ వైభవంగా కార్తీక మాస లక్ష దీపోత్సవ వేడుకలు





టైమ్స్ ఆఫ్ వార్త ౨ బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ కేంద్రంలోని అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో కొలువుదిరిన ద్వాదశ జ్యోతిర్లింగాల వద్ద సోమవారం రాత్రి కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష దీపోత్సవ మహొత్సవాన్ని అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆలయ కమిటీ ప్రతినిధులునిర్వహించారు. అయ్యప్ప మాల ధరించిన స్వాములు, అమ్మ సాములు, ప్రజలు, భక్తులు, హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై దీపాలు ముట్టించి లక్ష దీపోత్సవం మహొత్సవంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా గుడిమెట్ మహాదేవ మహారాజ్ జి ముఖ్య అతిథిగా పాల్గొని ఆధ్యాత్మిక ప్రవచనం తో పాటు భగవద్గీత గ్రంథం ప్రాముఖ్యత, హిందూ ధర్మం గొప్పదనంతోపాటు కార్తీక మాస దీపోత్సవ ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. రుద్రాంగి మురళి గుప్తా వారి తల్లి జ్ఞాపకార్థం లక్ష దీపోత్సవాలకు అవసరమే నూనెఉచితంగా వితరణ చేశారు. బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో 365 రోజులు సంవత్సరానికి సరిపడే దీపానికి నూనె దాతగా సైతం ఆయన ఉన్నారు. గుడికి విచ్చేసిన స్వాములకు భక్తులకు తాటి ప్రశాంత్ గుప్తా వారి ఆర్థిక సౌజన్యంతో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ వ్యవస్థాపక గురుస్వామి బే జూగం శంకర్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు ముదిరెడ్డి విట్టల్ రెడ్డి తోపాటు అయ్యప్ప మాల ధరించిన గురుస్వాములు, స్వాములు, అమ్మ స్వాములు, భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మీడియా సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

గత 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సి దళితులను ఆదు కోలేదు. గత 10 సంవత్సరాలలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత దళిత ముఖ్యమంత్రి చేస్తానని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారు.ఇప్పుడు నూతన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది. కాంగ్రెస్ పార్టీ కి నూతన ముఖ్యమంత్రి, మంత్రి వర్గం, ఎమ్మెల్యే లకు శుభాకాంక్షలు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు వేముల బలరాం శుభాకాంక్షలు తెలియజేశారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అయినా మా మాదిగలను దళితులను చిన్న చూపు చూడకుండా, ముఖ్యమంత్రి, ేదా, ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి గౌరవించాలన్నారు.అలాగే తెలంగాణ రాష్ట్రం లో మాదిగ నాయకులను గుర్తించి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ని కోరారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు వేముల బలరాం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీ లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేవెళ్ల సభ లో మీరు తూచ తప్పకుండ అమలు చేయాలన్నారు.ఎంతో మంది తెలంగాణ కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆత్మ బాలిదానాలు చేసుకున్నారు.తెలంగాణ లో ప్రతి మండలంకు రెసిడెన్షియల్ పాఠశాల లు ఏర్పాటు చేయాలన్నారు.కేంద్రం నుండి నవోదయ పాఠశాలలు రావట్లేదు.



తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తున్నందున ప్రతి నియోజకవర్గం కు ఒకటి నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు.కేజీ టు పీజీ ఉచిత విద్య, వైద్యం అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నారు.మా దళితులు 19 శాతం ఉన్న రిజర్వేషన్ ను రాజకీయంగా మాదిగ కులాలను ఆదుకోవాలని అన్నారు.ముఖ్యం గా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చినా ఆరు గ్యారంటీ లు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు వేముల బలరాం, పొందర్, జెన్ను, కనక రాజ్, తెమ్మెర్ఫు పొందర్ ఇటకరాజు, ఫ్రంట్ చైర్మన్ కొక్కెర భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 06-12-2023


# మిగ్‌జాన్ తుఫాన్ ప్రభావం

## వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు

## బొగ్గు ఉత్పత్తికి అంతరాయం

## హైదరాబాద్‌లో అక్కడక్కడా చిరుజల్లులు



**హైదరాబాద్,డిసెంబర్5 :** మిగ్‌జాం తుఫాను కోస్తాంధ్ర తీరానికి సమాంతరంగానే కదులుతున్నదని వాతావరణ శాఖ తెలిపింది. తుఫానులో కొంతభాగం సముద్రంలో, మరికొంత భాగం భూమిపై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. తీరానికి అత్యంత దగ్గరగా తీవ్ర తుఫాను కదులుతున్నదని, తుఫాను కేంద్రంలోని మేఘాలు భూభాగంపై ఉన్నట్లు పేర్కొంది. గడిచిన 6 గంటలుగా గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా తీవ్ర తుఫాను కదులుతున్నదని చెప్పింది. కావలి తీరానికి 40 కిలోమీటర్లు, బాపట్లకు 80 కిలోమీటర్ల దూరంలో తీవ్రతుఫాను కేంద్రీకృతమై ఉన్నదని తెలిపింది. ప్రస్తుతం తీరప్రాంతంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని ప్రకటించింది. మిగ్‌జాం తుఫానుప్రభా వంతో రాష్ట్రంలోని ఈశాన్య జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులు, బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతుందని వెల్లడించింది. ఈనేపథ్యంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసింది. ఈ జిల్లాల్లో అతిభారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడిం చింది. తుఫాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లా ల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నారు. భద్రాచాలం, అశ్వారా వుపేట, నేలకొండపల్లి, ఇల్లందు, అన్నపురెడ్డి పల్లి, కల్లూరు, ఆళ్లపల్లి, సత్తుపల్లి, దమ్మపేట, కూసుమంచి, కారేపల్లి మండలాలతోపాటు పాల్వంచ, తిరుమలాయపాలెంలో జోరుగా వర్షం కురుస్తున్నది. సత్తుపల్లిలో కురుస్తున్న వర్షానికి జేవీఆర్ ఓసీలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఇక మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. కరీంనగర్, పెద్దపల్లి, నల్లగొండ, జనగాం, యాదాద్రి భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, నాగర్‌కర్నూల్, మేడ్చల్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, హైదరాబాద్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీచేసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు సూచించింది. ఎత్తయిన ప్రదేశాలు, చెట్ల కింద ఉండొద్దని హెచ్చరించింది. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులను అప్రమత్తం చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం, భద్రాద్రి, ములుగు, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. నేడు, రేపు భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు పంపిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నిండిన చెరువులకు గండ్లు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాల వద్ద జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇక మంగళవారం తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లోని జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, సుచిత్ర, రాయదుర్గం, బహదూర్‌పల్లి, సూరారం, మియాపూర్, చందానగర్, మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, మూసాపేట, ప్రగతినగర్, నిజాంపేట్, మేడ్చల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, బోరబండ, అల్లాపూర్, రహమత్‌నగర్, మధురానగర్, సనత్‌నగర్, ఎస్ఆర్‌నగర్, మైత్రివనం, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, ఉప్పల్, బీఎన్‌రెడ్డిలో వర్షం కురిసింది.

## ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ఐటీ శాఖ మంత్రి పదవి ఇవ్వాలి

**- టీపీసీసీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కరోనా టైం లో ప్రతి గ్రామంలో ప్రజలకు ఎన్నో సేవలు అందించిన ఘనత మధన్ మోహన్ రావు అని అన్నారు. ఎల్లారెడ్డి లో ఎమ్మెల్యే చేయని జాబ్ మేలా పెట్టి నియోజక వర్గంలో ఐదు వేల నిరుద్యోగులకు ఉద్యోగాలు అందించిన ఘనత మధన్ మోహన్ రావు అని అన్నారు. అందుకే ఇప్పుడు ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి భారీ మెజార్టీ తో గెలుపొందిన ఆయనకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఐటీ చైర్మన్ అధ్యక్షుడుగా పార్టీకి సేవలు అందిచడం జరిగింది. దానితో పాటు ఆయనకు అమెరికా లో చదివిన వ్యక్తి ఐటీ పైన అనుభవుము వున్నా నాయకుడు, కావున రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి పెట్టె నాయకుడు మదన్ మోహన్ రావు. కాబట్టి మధన్ మోహన్ కు ఐటీ మంత్రి పదవి అధిష్టానము ఇవ్వాలని రాష్ట్ర నాయకులు రాఫియోద్దీన్ పత్రిక ప్రకటనలో కోరారు.

## స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి అభినందనల వెల్లువ



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి ని మంగళవారం వారి నివాసంలో కలిసి శాసనసభ్యునిగా విజయం సాదించినందుకు శుభాకాంక్షలు తెలిపిన బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండల ప్రజాప్రతినిధులు, బారాస పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన అందరికి ధన్యవాదాలు తెలిపిన పోచారం . ఆయన వెంట నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, బారాస బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర యువ నాయకులు, పోచారం సురేందర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమం లోకామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సొసైటీ చైర్మన్ లు, నాయకులు భానోత్ మోహన్ నాయక్, పాత బాలకృష్ణ గుప్త , దొడ్ల వెంకట్రామిరెడ్డి, పోతుల బొగడ గోపాల్ రెడ్డి, సంగ్రామ్ నాయక్, బాబా, ఎజాజ్, వహాబ్, గుల్లెపల్లి అనిత లు, కార్యకర్తలు, అభిమానులు పోచారం శ్రీనివాసరెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న శ్రీ కాల భైరవ స్వామీ బ్రహ్మోత్సవాలు


టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



జిల్లాలోని రామారెడ్డి మండలం ఇసన్నపల్లి రామారెడ్డి గ్రామంలో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి జన్మదినోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం బంగారు తొట్లే లో స్వామీ వారి ఊరేగింపు, ఎడ్ల బండ్ల ఊరేగింపు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి శ్రీ కాల భైరవ స్వామి దేవాలయం వరకు ప్రత్యేక ఆర్ టి సి బస్సులు నడుస్తున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈ ఓ ప్రభు స్వామి, అసిస్టెంట్ సురేందర్, ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డిని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**- కామారెడ్డి ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపిన మంద కృష్ణ మాదిగ**



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కాబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డికి జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ మాట్లాడుతూ కెసిఆర్, రేవంత్ రెడ్డి లు విచ్చలవిడిగా డబ్బు సంచులతో ప్రజలను కొనుగోలు చేయాలని కుట్ర చేసినా, కామారెడ్డి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే వెంకట రమణా రెడ్డిని గెలిపించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ ఎన్నికల్లో మాదిగలను అణిచివేయాలని చూసిన కేసీఆర్ ను, మాదిగలను చిన్నచూపు చూసిన రేవంత్ రెడ్డిని ఓడించి మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ ఎన్నికల్లో సామాజిక న్యాయం చేస్తామన్న బిజెపి పార్టీకే మాదిగలు అత్యధికంగా ఓట్లు వేశారని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి, రవి, పెద్దపల్లి స్వామి, శ్యామల, సుమలత, రమేష్, గడ్డం స్వామి, పూజ, సంధ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఉద్యోగ ఉపాధి కోసం సహకరిస్తూ ప్రోత్సహించాలి

**ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, సులోచన**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిరుద్యోగ సమస్య, పేదరిక నిర్మూలన కోసం సమాజంలోని నిస్సహాయులైన పేదలను గుర్తించి వారికి తమ వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత పాండు, సులోచన రాణి అన్నారు. సమాజ సేవ లో భాగంగా మహిళలు ఆర్థిక స్వలంబన పొందే దిశగా ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని వారు ఆకాంక్షించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని పోచారం గ్రామానికి చెందిన సుమలత కుట్టు శిక్షణ పూర్తి చేసుకుందని, శిక్షణ పూర్తి చేసుకున్నప్పటికీ ఉపాధి పొందేందుకు కుట్టు మిషన్ అవశ్యకత ఉందని తెలుసుకున్న ఇన్నర్ వీల్ క్లబ్ బృందం ఆమెకు చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. అదేవిధంగా జిల్లా కేంద్రం లోని రచన డిగ్రీ చదువులు పూర్తిచేసుకుని నిరుద్యోగంతో ఉన్న ఆమె పలు చోట్ల ఉద్యోగం కోసం వెళ్ళిన సందర్భాల్లో ఇంగ్లీష్ ధారాళంగా లేకపోవడంతో పలుచోట్ల ఆమె వెను తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. దీంతో ఆమె స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకొని ఆ సమస్యను అధిగమించి ఉద్యోగాన్ని సంపాదించాలని దృక్పథంలో ఉన్న తరుణంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ కోసం అవసరమైన ఫీజును ఆమెకు నగదు రూపంలో అందజేశారు. దీంతో రచన జిల్లా కేంద్రంలోని లిబర్టీ స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్లో కోచింగ్ కోసం చేరారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే విధంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన బాధ్యత ఉందని క్లబ్ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రచనకు స్పోకెన్ ఇంగ్లీష్ కోసం అయ్యే ఖర్చును, సుమలతకు ఉపాధి పొందేందుకు కుట్టుమిషన్ను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఇరువురు ఇన్నర్ వీల్ క్లబ్ బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి ఎండల రజిని తదితరులు పాల్గొన్నారు..

## యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పీజీ సీట్లను భర్తీ చేయాలి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న 200 పీజీ సీట్లను భర్తీ చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ కమిటి ఆధ్వర్యంలో అడ్మిన్ ముందు ధర్నా చేసి యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయంలో 2023 - 24 విద్యా సంవత్సర పిజి అడ్మిషన్లలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో అన్ని కోర్సులలో కలిపి 200 సీట్లు మిగిలిపోయాయని, కొన్ని కోర్స్ లలో సగం సీట్లు మాత్రమే నిండుతున్నాయని దానివలన కోర్సులు ఎత్తివేసే అవకాశం ఉందని, యూనివర్సిటీలో ప్రతి ఏటా వందల సంఖ్యలో సీట్లు మిగిలిపోతున్నాయన్నారు. కావున స్పాట్ కౌన్సిలింగ్ లేదా మరొక కౌన్సిలింగ్ ద్వారా అయినా పీజీ సీట్లను భర్తీ చేసి గ్రామీణ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ నాయకులు శివసాయి, ఆకాష్, హన్మాండ్లు, అశ్విత్, తరుణ్, రాము, రాజు, మన్యం కొండ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యేను కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నూతనంగా ఎన్నికైన ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్మ నియోజకవర్గంలోని అంకాపూర్ లో గల ఆయన నివాస గృహంలో వేమ ఉపాధ్యాయులంతా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేశారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా క్రీడల నిర్వహణ కార్యదర్శి సంగీతరావు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు జైడి రాజ్ కుమార్, జిల్లా వాలీబాల్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ బక్కూరి పవన్ కుమార్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ట్రెజరర్ రాజేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు పడగల్ గంగారెడ్డి, పిప్రి గంగారెడ్డి, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సీఎం గా రేవంత్ రెడ్డి ప్రకటన పై డిసిసి అధ్యక్షుడు మోహన్ రెడ్డి హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని ప్రకటించడం పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకటించినందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరుపున సోనియా గాంధీకి, మల్లికార్జున్ ఖర్గే కు, రాహుల్ గాంధీకి, ప్రియాంక గాంధీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజల అభీష్టం మేరకు కార్యకర్తల ఆలోచనలకు అనుగుణంగా అధిష్టానం నిర్ణయం తీసుకున్నందుకు అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే కాలంలో అధికారంలో జిల్లాను సుదర్శన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సేవ చేస్తూ జిల్లాను అభివృద్ధి వైపు తీసుకెళ్తామని తెలియజేస్తున్నాం అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందజేస్తాం

**య లమంచిలి శ్రీనివాసరావు.....**



టైమ్స్ ఆఫ్ వార్త ౹ బాన్సువాడ:

బాన్స్ వాడ నియోజకవర్గం లోని వర్ని మండలం జాకోరా గ్రామం తోపాటు శంకోరా, కూనిపూర్, గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు యలమంచలి శ్రీనివాస్ రావు కార్యకర్తలతో మాట్లాడుతూ మెజారిటీ శాసనసభ్యులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతున్నా తరుణం లో నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సహకరంతో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీప్రకటించిన ఆరు గ్యారంటీ లు, సంక్షేమ కార్యక్రమాలు నేరుగా లబ్ధి దారులకు చేకూరుస్తామని, రాబోయే రోజుల్లో ఎంపీ స్థానాలు గెలిపించు కొని స్థానిక ఎన్నికల్లో కూడా మెజారిటీ స్థానాలు దక్కించుకుంటామని, తద్వారా కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గం తీర్చిదిద్దుతామని, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ మండల పరిషత్ అధ్యక్షులు బజ్యా నాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు గంగా ప్రసాద్, ,అడ్వకేట్ బానోత్ రమేష్, మాజీ సర్పంచ్ బంజ గంగారాం, జిల్లా కార్యదర్శి చందా దత్తు,శనిగరం కిషన్,సొసైటీ డైరెక్టర్ చీమల బుడ్డయ్య, పోగుల చిన్న గంగారాం,సీనియర్ నాయకులు ముజీబ్, మండల కార్యదర్శి దయానంద్, రమేష్ గౌడ్, లచ్చ గౌడ్, దశరత్,కుమార్,భాషీర్, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
06-12-2023
4

## అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్‌ను కలిసిన

# వివిధ సంఘాల నాయకులు







టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా గెలుపొందిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ను వివిధ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా అద్భుతమైన మెజారిటీ సాధించడం పట్ల పలు సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా దశాబ్దాల ఆకాంక్ష నెర వేరిందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు.నిజామాబాద్ నగర అభివృద్ధి కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమం దిశగా పయనిస్తానని ఎమ్మెల్యే ధన్ పాల్ తెలపడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతాన్కర్ లక్ష్మీనారాయణ,కోటగిరి కిషన్ గుప్తా, కోటగిరి సురేష్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.రామ్మోహన్రావు,రిటైర్డ్ ఉద్యోగులు, వివిధ యువజన, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బీచ్ వాలీబాల్ లో మగ్గిడి జట్లకు ఛాంపియన్షిప్

### రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆరుగురు విద్యార్థులు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లాలోని మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ జట్లు జిల్లా స్థాయి బీచ్ వాలీబాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నాయి.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీల్లో భాగంగా జక్రాన్పల్లి మండలం కలిగోటు గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల బీచ్ వాలీబాల్ ఛాంపియన్షిప్ పోటీలలో భాగంగా అండర్ 14, 17 బాలికలు చాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకోగా అండర్ 14 బాలురు సైతం విజేతలుగా నిలిచారు.దీంతో ఈ నెల 8 నుంచి 10 వరకు మహబూబ్నగర్ జిల్లాలో జరగ నున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల బీచ్ వాలీబాల్ ఛాంపియన్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడా కారులలో బాలికల విభాగంలో హిమా ప్రియ, విజ్ఞత,సంజన,మానస ఉన్నారు.బాలుర విభాగంలో జస్వంత్, సాయి చరణ్ ఉన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు హరిత, ఎంజేపి జూనియర్ కాలేజ్ దాస్ నగర్ ప్రిన్సిపాల్ జీవన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుమ లత,వీడిసి సభ్యులు అభి నందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు మధు పాల్గొన్నారు.

## బోధన్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉండాలి




### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి...

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

అసెంబ్లీ ఎన్నికలలో గెలుపొందిన బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బోధన్ నియోజ కవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ బోధన్ నియోజకవర్గం అభివృద్ధి కొరకు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి,వడ్డి మోహన్ రెడ్డి లు అన్నారు.బోధన్ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికలలో గెలుపొందిన సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, టిఫిసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మోహన్ రెడ్డి గెలుపు కొరకు 33,555 ఓట్లు అందించిన నియోజకవర్గ ప్రజలకు, ఎలాంటి ఆపేక్ష లేకుండా కష్టపడి పని చేసిన బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానికంగా బోధన్ లో ఉండాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తూ.చ. తప్పకుండా నెరవేర్చాలని అన్నారు. బీజేపీ నాయకులకు కావాల్సింది బోధన్ అభివృద్దేనని బోధన్ అభివృద్ధి కొరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, అడ్లూరి శ్రీనివాస్, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్, వివిధ మండలాల అధ్యక్షులు ఇంద్రకరణ్, ప్రవీణ్, మనోహర్, రామరాజు, హరికృష్ణ, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకొన్న కాంగ్రెస్ నాయకులు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బోధన్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి గెలుపొందడంతో పోచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరడి రవికుమార్ పోచమ్మ ఆలయం వద్ద తన మొక్కులు చెల్లించుకొన్నాడు. అంతకు ముందు గ్రామంలో భాజా భజంత్రీలతో ఊరేగింపు నిర్వ హించారు. ఎన్నికల్లో సుదర్శన్ రెడ్డి గెలుపొందితే పోచమ్మ ఆలయంలో 101 కొబ్బరికాయలు కొడతానని రవికుమార్ మొక్కుకున్నారు. ఈక్రమంలో ఆయన గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులతో కలిసి రవికుమార్ పోచమ్మ ఆలయం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుని చెల్లించుకొన్నారు.కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ నీ ఆదుకొని గ్రామం అండగా నిలిచిందని అన్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, రవికుమార్ లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదలకు అండగా ఉంటుందని, నీతి నిజాయితీకి, ధర్మం, అధర్మానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో విజయ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీరడి రవికుమార్, మాజీ ఎంపీటీసీ సాయన్న,సుంకరి సుదర్శన్,జక్కుసాయన్న, గోవింద్ రెడ్డి,కట్ట లక్ష్మయ్య,కట్ట సాయిలు,కోలవిజయ చందర్,వైకుమార్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థులు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ జోయీస్ థామస్ తెలిపారు. ఇటీవల జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సిమ్మింగ్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన ముగ్గురు బాలురు, ముగ్గురు బాలికల విభాగంలో నుంచి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో బాలుర విభాగంలో మొహమ్మద్ అనాజ్, మహమ్మద్ సాద్ హసన్, మహమ్మద్ పైజాన్, బాలికల విభాగంలో డి. అని, ఎస్. అనన్య, జె. అక్షర ఉన్నారు. వీరు ఈనెల 5,6 తేదీలలో కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకుడు ఫాదర్ జోయీస్ థామస్, బ్రదర్ థామస్.. క్రీడాకారులను, పిఈటి ప్రకాష్ ను అభినందించారు.

## సి ఎం ఆర్ రైస్ ను మిల్లర్లు పర్యవేక్షించాలి

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

సి.ఏం.ఆర్. రైస్ ను మిల్లర్లు త్వరతగతిన పెట్టేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ పౌర సరఫరాల అధికారులకు సూచించారు. మంగళవారం తన ఛాంబర్ లో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సి.ఏం.ఆర్ రైస్ బాగా పెడుతున్న రైస్ మిల్లర్లకు తక్కువుగా పెడుతున్న వారి నుండి బధలాయిస్తూ వేగవంతంగా దాన్యం మారా డించి ఎఫ్.సి.ఐ కి తరలించేలా పర్య వేక్షించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్య క్రమంలో డి. ఎస్. ఒ. మల్లికార్జున్ బాబు, సహాయ పౌర సరఫరా అధికారులు, డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రైతు, సైనికుడు చేసే సేవలు అభినందనీయం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



దేశ సేవలో సైనికులు వ్యవసాయ రంగంలో రైతులు చేస్తున్న సేవలు అభినందనీయమని టిఎమ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం అన్నారు. టిఎమ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సి ఎస్ ఐ ఆవరణలోని సండే స్కూల్ బిల్డింగ్ లో రైతుకు, సైనికుడికి ఘనంగా సన్మానం నిర్వహించారు. తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సేవ చేయాలనే ఉద్దేశంతో తాటి మానెమ్మ రాములు పేరున టిఎమ్ఆర్ ఫౌండేషన్ ఘనంగా సన్మానం నిర్వహిస్తున్నామని సంస్థ చైర్మన్ గా తాటి వీరేశం, వైస్ చైర్మన్ అశోక్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా టిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైనికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, సైనికులు చేసే సేవలు అభినందనీయమని అన్నారు. వారి దేశభక్తి మరువలేనిదని కొనియాడారు. సైనికులకు వందనం,.. రైతులకు నీరాజనం అనే పేరుతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించడం సంతోషించదగ్గ విషయమని సి ఎస్ ఐ సిటిజన్ ఫారం చార్లెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ తాటి వీరేశం, తాటి అశోక్ కుమార్, టి. లలిత, టీ పద్మ, చల్ల గంగాధర్, చర్చ్ ఫాదర్లు రెవరెండ్ జార్జ్, రెవరెండ్ ప్రకాష్, రెవరెండ్ స్టాన్లీ, సిఎస్ఐ సీనియర్ సిటిజన్స్ ఫారం అధ్యక్షుడు చార్లెస్, వైస్ ప్రెసిడెంట్ ప్రకాశం, ఎం. జె. ప్రకాశం, యువకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
06-12-2023


## బాలల హక్కులను సంరక్షించాలి... ఐసీడీఎస్ సీడీపీవో జానకి....




టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

బాలల హక్కులను సంరక్షించాలని బోధన్ సీడీపీవో జానకి తెలిపారు. మంగళవారం బోధన్ పట్టణంలోని బస్వాతారక నగర్ లో గల ప్రభుత్వ పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీడీపీవో జానకి పాల్గొని బాలల హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు.లింగ వివక్ష చూపకుండా బాల బాలికలకు చదువుకునే హక్కు కల్పించాలి. బాల్య వివాహాలు జరగకుండా, బాల కార్మికులు లేకుండా చూడాలని పిలుపునిచ్చారు. పిల్లల అక్రమ రవాణా అరికట్టాలని అన్నారు.పిల్లలకు సమస్యలు ఎదురైతే 1098 కి ఫోన్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాలల పరిరక్షణ అధికారి నాగేల్లిబాబు, స్వప్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక, గంగవేని ఆసియా, సౌజన్య, అంగన్వాడీ టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## చేపలవేటకు వెళ్లి జాలరి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల చికిలి గ్రామ శివారులో గలజన్నేపల్లి వాగులో, జాలరి మృతి చెందినట్లు మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు, తెలిపారు.ఆయన తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలాయున్నాయి. నవీపేట్ మండల తడుగాం గ్రామానికి చెందిన జీరనర్సయ్య.తండ్రి ఎల్లయ్య. వయస్సు 43 సం-రాలు. వృత్తి చేపలు పట్టడం కులంముదిరాజ్.మృతుడు డిసెంబర్ 4 తారీకు ఉదయం చేపలు పట్టటానికి చికిలి శివారు వాగులోకి చేపలుపట్టటానికి వెళ్లారు.చేపలు పట్టె సమయములో ప్రమాదవశాత్తు కాలుజారి నీటమునిగి మృతి చెందాడని, మృతుడు ఇంటికి తిరిగి రాకపోవడముతో మృతుని భార్య జీరఇంద్ర, వాగులోకి వెళ్లి చూడగ, వలచుట్టుకొని మృతి చెందాడని,మృతుని భార్యపిర్యాదు మేరకు కేసు నమోదు చేసికొని,పోస్టుమార్టం కొరకు నిజామాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపారు.

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా,

**నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..**

**కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజానీకానికి అందేలా కృషి చేస్తా...**

**వి.జగదీశ్వర్ గౌడ్..శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి....**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీ నా మీద నమ్మకం ఉంచి ఒక్క నెలలోనే నాతో నడిచి ఒక లక్ష తొమిది వేల తొమిది వందల ముప్పై (109930) ఓట్లు వేసి నన్ను కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళలా రుణపడి ఉంటాం..శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృదే ప్రధాన లక్ష్యంగా,బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆశయాన్ని బలం చేకూర్చే విధంగా నా వెంట నడిచిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలకు,నాయకులకు,అభిమానులకు ధన్యవాదాలు..మియపూర్ విశ్వనాథ గార్డెన్ నందు ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు భరోసాను అందించారు శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్..కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని,టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



నాయకత్వంలో రాష్ట్రం మొత్తం కాంగ్రెస్ జెండా రెపరేపలాడుతుందని,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.ఎన్నికలలో గెలుపోటములు సహజం,ప్రజాతీర్పును గౌరవిస్తాం,నా వెంట నడిచిన నియోజకవర్గ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు, శేరిలింగంపల్లి ప్రజాలతోనే ఉంటాం,ప్రజాలకోసమే పని చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళ నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు కు అభినందనల వెల్లువ.

**హ్యాట్రిక్ విజయానికి దోహదపడిన అందరికి కి కృతజ్ఞతలు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను మూడో సారి భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేసిన కార్పొరేటర్లు ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాసేవయే పరమావధిగా భావించి గడిచిన ముప్పై ఐదు సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మాధవరం కృష్ణారావు కి మద్దతుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా నిత్యం ప్రజలమధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని యోధుడిగా పనిచేస్తున్న మన ఎమ్మెల్యే కృష్ణారావు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలియజేస్తున్నాను..



## కాంగ్రెస్ సిఎం అభ్యర్థి రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)..

అయితే అనూహ్యంగా హైదరాబాద్‌లో ఉన్న రేవంత్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. సిఎం పదవికి రేవంత్ పేరునే నేతలంతా ఖరారు చేశారని, మంత్రివర్గ కూర్పుపై తుదినిర్ణయం తీసుకునేందుకే రేవంత్‌ను ఢిల్లీకి రావాలని ఆదేశించారని సమాచారం. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కాంగ్రెస్ ముఖ్యనేతలతో కీలక సమావేశం జరిగిం ఈ భేటీలో కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క పాల్గొన్నారు. తెలంగాణకు కాబోయే సీఎం అభ్యర్థిపై చర్చించిట్లు తెలుస్తోంది. సీఎం అభ్యర్థి ఎంపికపై కాసేపట్లో ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా తమకు ఆమోద యోగ్యమేనని భట్టి విక్రమార్క, ఉత్తమ్‌లు తెలిపారు. తన అభిప్రాయం కూడా కాంగ్రెస్ హైకమాండ్‌కు చెప్పానని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సీఎం అయ్యేందుకు నాకు అన్ని అర్హతలు ఉన్నాయని, మొదటి నుంచి తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం అభ్యర్థి ఎంపికపై హైకమాండ్ అన్ని ఆలోచనలు చేస్తుందని, నలుగురు.. ఐదుగురు రేసులో ఉండటం తప్పుకాదని ఉత్తమ్ అన్నారు. హైకమాండ్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని, పార్టీ అంతర్గత విషయాలు బయటకు చెప్పలేనని ఉత్తమ్ తెలిపారు. తాజాగా ప్రమాణస్వీకారానికి రాజ్‌భవన్‌లో సైతం ముమ్మర ఏర్పాట్లు జరిగాయి. ఈ క్రమంలో పార్టీ పరిశీలకుల సమావేశంలో సోమవారం సీఎల్పీ మీటింగ్ జరిగింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలంతా సీఎం ఎంపిక బాధ్యతను అధిష్ఠానానికి అప్పగించారు. సీఎం పదవి, కేబినెట్ బెర్తుల విషయంలో పంచాయితీ నేపథ్యంలో వాయిదాపడింది. ముఖ్య నేతలు పట్టువీడకపోవడంతో డీకే శివకుమార్‌తో పాటు పరిశీలకులను అధిష్ఠానం ఢిల్లీకి పిలిపించిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు సీనియర్లు సైతం ఢిల్లీలో మకాం వేశారు. ఎవరికి వారు తమ బెర్తుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎస్సార్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎస్సార్ స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు ఇంచార్జ్ ప్రణీత్ కుమార్ తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో వివిధ శరీర బరువు కేటగిరీలో ప్రాతినిధ్యం వహించిన 13 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. వీరిలో బాలుర విభాగంలో రియాన్ రాజ్, అనుదీప్, రేష్వంత్, రోహన్, దివాకర్, రిషిత్ ఉన్నారు. బాలికల విభాగంలో రిషిత, సాహితీ, వినీల, ప్రణీత, మీరాజాస్మిన్, శరణి, సాయి నిత్య ఉన్నారు. వీరు ఈనెల 5, 6 తేదీలలో కరీంనగర్ జిల్లాలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఇశాక్ అహ్మద్, వైస్ ప్రిన్సిపల్ ప్రత్యూష, పిఈ టి గంగ మురళి, బాలు, విజయ్, సుజాత వీరంతా కలిసి విద్యార్థులను అభినందించారు.

## ఎమ్మెల్లేను కలిసి శుభకాంక్షలు తెలిపిన మాక్లూర్ బీజేపీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ కేంద్రానికి చెందిన బీజేపీ నాయకులు,ఆర్మూర్ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్లే పైడి రాకేష్ రెడ్డిని మర్యాదాపూర్వకముగా కలిసి, పుష్పగుచ్ఛం ఇచ్చి షాలువాతో సన్మానంచి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాక్లూర్ గ్రామానికి చెందిన హీరామల్ల విష్ణువర్ధన్, హీరామల్ల లక్ష్మీనారాయణ, కులకర్ణి అనీల్ కుమార్, బీర్కూర్ కిషన్ రావు,బ్యాగరి నర్సయ్య.బొంకన్ పల్లి గ్రామాన్నికి చెందిన సంపత్ రావు. తదితరులుయున్నారు

## ముఖ్యమంత్రి పదవి తమ సామాజిక వర్గానికి చెందిన నాయకునికి ఇవ్వాలి

**యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కెర భూమన్న**



టైమ్స్ ఆఫ్ వార్త-మాక్లూర్.

ముఖ్యమంత్రి పదవి ఎవరికి ఇచ్చిన, సామాజిక వర్గానికి ఇయ్యాలని రాష్ట్ర యునైటెడ్ ఫ్రాంట్ అధ్యక్షులు కొక్కెరభూమన్న అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలలో మాట తప్పితే మాదిగలందరం తీరగబడతామని,గత 30సంవత్సరాలుగా ఎస్సి వర్గకరణ కోసం పోరాడుతున్న తమ సామాజిక వర్గానికి కాంగ్రెస్ మొదటి అసెంబ్లీ సమావేశం లో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ ఎస్సి వర్గీకరణ లో నిర్లక్ష్యంవహిస్తే.ఉపేక్షిందిలేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసే దిశగా పనిచేయాలని అన్నారు.రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు ను పేరు మార్చి 10 వేలను 12 వేలకు పెంచి పథకాన్ని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ ది అన్నారు.రేవంత్ రెడ్డి చేవెళ్ల సభలో ఇచ్చిన హామీలలో చేవెళ్ల డిక్లరేషన్ చేయాలని కోరారు.మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువగా ఉన్న దళిత కుటుంబానికి 10లక్షల దళిత బంధు తీసుకొచ్చిన పథకాన్ని నిరంతరంగా కొనసాగించాలని అన్నారు

## బాన్సువాడ లో ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త ౧ బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని వాటర్ ఫిల్టర్ బెడ వద్ద నూత నంగా నిర్మించిన కొమరవెల్లి మల్లన్న ఆలయం ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా ఐదవ రోజు ఆయన మంగళవారం శ్రీ కృష్ణ యాదవ సంఘం బాన్సువాడ వారి ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పండుగ మహోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. బాజా భజంత్రీలతో, బోనాలు ఎత్తుకొని, శివసత్తుల ఆట పాటల నడుమ ఎల్లమ్మ బోనాల శోభాయాత్ర చేపట్టారు. యాటను కోసి, ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి వారి మొక్కులు తీర్చుకున్నారు. డిసెంబర్ ఒకటో తేదీన ప్రారంభమైన ఆలయ ప్రతిమ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు ఐదు రోజుల పాటు ఘనంగా కొనసాగాయి. ఆచార వ్యవహారాల నడమ కార్యక్రమాలు కొనసాగాయి. ఐదు రోజుల పాటు అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గంలోని అన్ని మండలాల యాదవ సోదరి, సోదరులతో పాటు బాన్సువాడ శ్రీకృష్ణ యాదవ సంఘం ప్రతినిధులు గొల్ల మంద రేణుక బాగన్న యాదవ్ తోపాటు మాతాలు, ప్రజలు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విజయం

**సాధించిన మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన..**

**- బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, తూము శ్రావణ్ కుమార్, అంబటి శ్రీనివాస్...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లో భారీ మెజార్టీతో మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగ గెలుపొందిన మాధవరం కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన, బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, మూసాపేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్...అనంతరం రవిసింగ్, మాట్లాడుతూ మూడోసారి భారీ మెజార్టీతో గెలిచి రికార్డ్ సృష్టించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలవడం చాలా సంతోషకరమని తెలిపారు అలాగే కూకట్ పల్లి ప్రజలు కూడా ఎమ్మెల్యే కృష్ణ రావు వైపే మొగ్గు చూపారని ఇలాంటి నాయకునికి బ్రహ్మరథం పట్టి భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...

## బాన్సువాడ లో వర్షం....

టైమ్స్ ఆఫ్ వార్త ౧ బాన్సువాడ:

మీ చౌంగ్ తుఫాన్ కారణంగా బాన్సువాడ నియోజకవర్గం తోపాటు డివిజన్ పరిధిలోని ఆయా మండలాలలో మంగళవారం జోరుగా వర్షం పడుతుంది. ఒకసారి గా వాతావరణం చల్లబడింది. తుఫాన్ కారణంగా వర్షం కురిసే అవకాశం ఉందని ఇప్పటికీ వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లరాదని అధికారులు, నాయకులు, సూచిస్తున్నారు.

## స్కూల్ బస్ ఢీకొని ఒకరి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూరు గ్రామంలోని వాణి విద్యాలయం స్కూల్ బస్సు ఢీకొని ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అబ్బాపూర్ తండా కు చెందిన కాట్రోత్ సవిత భాయ్ (60) మంగళవారం సాయంత్రం బస్సు ఉత్తునూరు నుండి యాచారం విద్యార్థులను తీసుకుని వెళ్తుండగా వజ్జపల్లి తండా వద్ద మోటార్ సైకిల్ కు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు బంధువు రతన్ సింగ్ మోటార్ సైకిల్ పై ఉత్తునూర్ హాస్పిటల్ కు వచ్చి తిరిగి యాచారం వెళుచుండగా ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కృష్ణారావు కి శుభాకాంక్షలు

### తెలియజెసిన సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి....



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించిన మాధవరం కృష్ణారావుకి శుభాకాంక్షలు తెలియజేసిన కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు పిడికిటి గోపాల్ చౌదరి..

## కూకట్ పల్లి ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టించిన "కోఆర్డినేటర్"..

### మూడో సారి గెలుపులో తన వ్యూహం తో లీడర్ ను క్యాడర్ ను సమన్వయం చేయడం లో కీలక పాత్ర ...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు ముచ్చటగా మూడో సారి గెలుపొందదడంలో బీ ఆర్ ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ఆరోరా కృషి ఎనలేనిది. నియోజకవర్గంలో అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పార్టీ నాయకులు కార్యకర్తలను సమన్వయం చేయడంలో రెడ్డి సతీష్ అరోరా కీలకపాత్ర వహించారు. బీ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటన నాటి నుంచి మొదలుకొని ఎన్నికలు పూర్తి అయ్యే వరకు మాధవరం కృష్ణారావు గెలుపుకోసం ప్రణాళికలు రూపొందించి వాటిని పక్కాగా అమలు చేసి లక్ష్యం సాధించడంలో సఫలమయ్యారు. ప్రత్యర్థి పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా తననే లక్ష్యంగా చేసుకొని మీడియాలో దుశ్ర్పచారం చేసినా పట్టించు కోకుండా తను నమ్ముకున్న నాయకుడిని గెలిపించు కునేందుకు కృషి చేసి ప్రత్యేకత చాటారు. కూకట్పల్లిలో మూడో సారి బి ఆర్ ఎస్ పార్టీ గెలుపొందదడంలో ఆద్యంతం తనదైన పాత్రను పోషించిన సతీష్ అరోరను ప్రతిఒక్కరు కొనియాడుతున్నారు. లీడర్ ను క్యాడర్ ను సమన్వయం చేస్తూ మాధవరం కృష్ణారావు గెలుపులో కీలక పాత్ర వహించారు..

## ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డికి అభినందనల వెల్లువ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి విజయకేతనం ఎగరవేయడంతో ఆయన క్యాంపు కార్యాలయం వద్ద సందడి నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సందడిగా మారింది.మంగళవారం హస్తినాపురం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకొని దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అందోజు సత్యం చారి సత్యం చారి మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేసిన అభివృద్ధి తిరిగి ఆయనను ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో విచ్చేసి ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివ నగర్ మండలంలోని ఉత్తునూరు గ్రామానికి చెందిన అరిగె రవి నివాసపు ఇల్లు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కాలిపోయింది. ఇంటిలో గల ఫర్నిచర్ , రెండు టీవీలు, పెండ్లి సామాను, బట్టలు బియ్యం, కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు.

## రేవంత్ రెడ్డి అనే నేను

# తెలంగాణ రాష్ట్రం రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణం

**కాంగ్రెస్ లో చేలరేగిన పవర్ తుఫాన్‌ను 10 జనపథ్ హైక్ సృష్టించి చల్లార్చింది.**

**48 గంటల మ్యూజికల్ చైర్ ఆటలో సిఎం విజేత రేవంత్ రెడ్డి.**

**మరో మారు పవర్ సెంటర్ గా మారిన నల్గొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయం**

**ప్రభుత్వ ఏర్పాటు లో మళ్లీ తెరకెక్కిన సీనియర్ జూనియర్ నాయకుల పంచాయతీ**

**బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారకుండా కేసీఆర్ కట్టడి చేయగలరా?**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల ఫలితాలపై యావత్ భారతదేశం గమనిస్తుందని నాడు రోడ్ షోలో రాహుల్ గాంధీ ఇచ్చిన సందేశాన్ని గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బహుశా మర్చిపోయినట్లు రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు జరిగిన ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసిందే. ఎట్టకేలకు రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి పోటా పోటీ 64 స్థానాల మెజార్టీ ఇచ్చి అధికారాన్ని కట్టబెట్టారు. ఈ సందర్భంగా దేశంలో ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓటమి చవి చూడటం, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాన్ని ఎఐసిసి క్షుణ్ణంగా గమనించ సాగింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లో చోటుచేసుకున్న పవర్ పాలిటిక్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించ సాగారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు జరిపిన ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు కార్గే, సీనియర్ నాయకులు ముంమ్మరంగ ప్రచారం నిర్వహించి అభ్యర్థులను గెలిపించడం లో ప్రముఖ పాత్ర వహించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ అధిష్టానం గెలిచిన ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి సీఎల్పీ నాయకుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. సీఎల్‌పి నాయకుడే ముఖ్యమంత్రి పదవిని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ మేరకు రేవంత్ రెడ్డి పేరును ప్రకటించే సమయాన సమావేశానికి ఆహాజరైన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డాక్టర్ డీకే శివకుమార్, తెలంగాణ పార్టీ ఇంచార్జ్ ఠాక్రే, ఏఐసిసి ముఖ్య నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలైన బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు వెళ్లిపోవడంతో సీఎం పదవి ఎన్నిక ఢిల్లీకి మారింది. ఇటికేలకు ఏఐసిసి సీనియర్ పార్టీ నాయకులతో ముమ్మరంగా సమావేశాలు ఏర్పాటు చేసుకుని చర్చించింది. క్షణం క్షణం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకో బోవు విషయాలన్నిటిపై సుదీర్ఘంగా రచించింది. జరగబోవు పరిణామాలను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలోనే సమీక్షించి టిపిసిసి అధ్యక్షులుగా అనుముల రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఏఐసిసి మంగళవారం రాత్రి ప్రకటించి రాజకీయాలకు తేరదింపింది. 1969 లో జన్మించిన అనుముల రేవంత్ రెడ్డి విద్యాభ్యాసం అనంతరం తొలిరోజుల్లో ఏబీవీపీ సభ్యుడుగా కొనసాగారు. 2006లో స్వతంత్ర అభ్యర్థిగా మెడ్జల్ జెడ్పిటిసి గా ఎన్నికయ్యారు. 2007లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరి2009, 2014లో ఎన్నికల్లో ఎమ్మెల్యేగా, నాటి అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ గా వ్యవహరించారు. 2017లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018 లో జరిగిన ఎన్నికల్లో కొడంగల్ నుంచి పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. టిపిసిసి అధ్యక్షులుగా కొనసాగిన ఉత్తంకుమార్ రెడ్డి స్థానంలో అధిష్టానం ముగ్గురు వర్కింగ్ పార్టీ అధ్యక్షులను నియమించిఉండే. అంతరం టిటిసిసి అధ్యక్ష పదవి అలంకరించి నాటినుండి పార్టీలో సీనియర్, జూనియర్ నాయకుల మంటు ఎంతో రేవంత్ రెడ్డిని ఇబ్బందులను గురి చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆయన మొక్కవోని ధైర్యంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో విజయం సాధించిన అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో జోష్ పెంచడంలో రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేశారు. అయితే ఈ నేపథ్యంలో హైదరాబాద్ టు ఢిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకున్న రాజకీయాలలో మరో మరు నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పవర్ సెంటర్ గా మారింది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులైన భట్టి విక్రమార్క, ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏఐసిసి ప్రకటించడం తెలిసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ అందరికీ సమచిత స్థానం కల్పిస్తుందని ఈ సమావేశంలో పాల్గొన్న ఇద్దరు సీనియర్ నేతలో సమక్షంలోనే ప్రకటించిన ప్పటికీ వారిలో ఎటువంటి స్పందన కనిపించడం లేదు. 1961 ఖమ్మం జిల్లా శ్రీరామ్ మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో జన్మించిన మల్లు భట్టి విక్రమార్క పోస్ట్ గ్రాడ్యుయేట్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్యేగా, తెలంగాణ రాష్ట్రంలో 2014లో జరిగిన ఎన్నికల్లో మధిర నియోజకవర్గం నుండి విజయం సాధించారు. అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ గా సీఎల్ పి రాణించారు. సీఎల్పీ నాయకుడిగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 109 రోజులు1364 రోజులు ఎండ చలి వాన కొండ గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహానేత. నల్గొండ జిల్లా సూర్యపేట 1962లో జన్మించిన ఉత్తమకుమార్ రెడ్డి విద్యాభ్యాసవానంతరం, భారత వైమానిక దళంలో ఫైటర్ పాయిలెట్ గా మిగ్ 21,మిగ్ 23, ఫ్రంట్ లైన్ ఫైటర్ స్వేర్ రెంట్ లీడర్ గా పనిచేశారు. అనంతరం భారత రాష్ట్రపతి భవన్ అధికారిగా, భారత రాష్ట్రపతి విదేశాలలో పర్యటిస్తున్న సందర్భాలలో కంట్రోలర్ అధికారిగా పనిచేశారు. 1999 లో కోదాడ నుండి ఎమ్మెల్యే గా, 2009,2014లో హుజూర్ నగర్ నుండి విజయం సాధించారు. 2018లో హుజూర్నగర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. 2014లో కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ హయంలో గృహ నిర్మాణ శాఖ మాత్యులుగా పనిచేసిన అనుభవం ఉంది. కానుక దశలో ముఖ్యమంత్రి పదవి పోటీదారుడుగా వార్తలు ఎక్కిన విషయం తెలిసిందే. భువనగిరి పార్లమెంట్ సభ్యులు, నల్లగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి. 1999,2004,2009,2014 లో నల్గొండ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు వైఎస్ఆర్ ప్రభుత్వం సమాచారం అనంతరం ఓడరేవుల మంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అప్పట్లో తన మంత్రి పదవికి రాజీనామా చేసిన నాయకుడు.. ఇంకా ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీకి విజయం సాధించిన అనేకమంది అనుభవం కలిగిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న రేవంత్ రెడ్డి సీనియర్లందరినీ ఏ మేరకు సముచిత స్థానం కల్పించి పాలన సాగిస్తారా లేక కాంగ్రెస్ పార్టీ అంటే కలహాల కుంపటి అన్న సార్థకం చేస్తారా వేచి చూడాల్సిందే. సంపూర్ణ మెజార్టీ కోసం టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో కలుపుకొని పటిష్టమైన పార్టీగా తీర్చిదిద్దుతాడా వేచి చూడాల్సిందే.

### కాంగ్రెస్ లో చేరనున్నా 4 బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు

భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ మంత్రి చామకూరు మల్లారెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, దేవి రెడ్డి సోదిరెడ్డిలో అతి త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం.

### రేవంత్ రెడ్డి ఎంపిక పట్ల గ్రామ గ్రామాన సంబరాలు.

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి ఈనెల 7న ప్రమాణ స్వీకారం చేయనున్నారని అధిష్టానం ప్రకటించిన నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు బాణసంచరాలు కాల్చి సంబరాలు జరుపుకుంటున్నాయి. ఆయన నియామకం పట్ల హర్ష వ్యక్తపరుస్తున్నారు.

# ఢిల్లీ నివాసం ఖాళీకి కెసిఆర్ ఆదేశాలు

### ప్రగతిభవన్ నుంచి ఖాళీ చేస్తున్న అధికారులు



**హైదరాబాద్,ఫిబ్రవరి10 :** ప్రగతి భవన్ ను ఖాళీ చేస్తున్న తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ ఢిల్లీలోని అధికారిక నివాసాన్ని కూడా ఖాళీ చేస్తున్నారు. ముఖ్యమంత్రులకు ఢిల్లీలో ఓ అధికారిక నివాసం కేటాయిస్తారు. ఎంపీగా ఉన్నప్పుడు కేటాయించిన ఇంటినే.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా కొనసాగిస్తున్?రు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా కూడా రాజీనామా చేసినందున ఆ ఇంటిని పార్లమెంట్ కు అప్పగించాల్సి ఉంది. ధ ుల్లీకి ఎప్పుడు వెళ్లినా తుగ్లక్ రోడ్డులోని ఇంట్లో కేసీఆర్ ఉంటారు. ఎంపీగా ఓడిపోయిన తర్వాత కవిత కూడా ఢిల్లీ ఎప్పుడు వెళ్లినా ఆ ఇంట్లోనే ఉంటారు. రెండు దశాబ్దాలుగా దేశ రాజధాని ఢిల్లీలో కేసీఆర్ అధికారిక నివాసంగా ఉంది. 2004 నుండి ఢిల్లీలోని తుగ్లక్ రోడ్‌లోని ఇల్లు అప్పట్లో కేసీఆర్ ఎంపీగా ఉన్నప్పటి నుండి అధికారిక నివాసంగా ఉంది. ఆ తర్వాత సీఎంగా ఉన్న సమయంలో ఆ ఇంటిని అధికారిక నివాసంగా ఎంచుకున్నారు. ప్రస్తుతం తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది.రాష్ట్రంలో గెలిచిన తర్వాత కేసీఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. సీఎం హోదాలో హస్తినకు వచ్చినప్పుడల్లార ఇదే ఇంట్లోనే ఉండేవారు. అధికారం కోల్పోయిన ఏ ప్రజాప్రతినిధి అయినా తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేయడానికి ఒక నెల సమయం ఉంటుంది. కానీ, కేసీఆర్ ఆదేశాల మేరకు రెండు మూడు రోజుల్లో ఇల్లు పూర్తిగా ఖాళీ చేయనున్నారు. ఆ ఇల్లు ఖాళీగా ఉంటే రెండు దశాబ్దాలుగా ఈ ఇంటితో కేసీఆర్‌కు ఉన్న సంబంధం తెగిపోతుంది. 2004లో టీఆర్ఎస్ తరపున కరీంనగర్ నుంచి ఎంపీగా ఎన్నికై మన్మోహన్‌సింగ్ కేబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా కేసీఆర్ పనిచేశారు. ఆ సమయంలో కేంద్ర మంత్రి హోదాలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు తుగ్లక్ రోడ్డులోని టైప్ 8 క్వార్టర్‌ను కేటాయించింది. 2006లో కేంద్ర మంత్రి పదవికి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన కేసీఆర్.. ఉప ఎన్నికల్లో ఎంపీగా గెలిచి అదే సభలో కొనసాగారు. 2009లో మహబూబ్ నగర్ నుంచి ఎంపీగా ఎన్నికైన ఆయన అదే నివాసంలో ఉంటున్నారు. 2014లో తెలంగాణ సీఎం అయిన కేసీఆర్.. ముఖ్యమంత్రులకు ఢిల్లీలో అధికారిక నివాసాలను కేటాయిస్తుంది కేంద్ర ప్రభుత్వం. ఇందులో భాగంగా అదే నివాసాన్ని కేసీఆర్ కు కేటాయించారు. అదే సమయంలో కేసీఆర్ కూతురు కవిత నిజామాబాద్ ఎంపీగా గెలుపొందారు. ఆమె ఆ నివాసాన్ని తన అధికారిక నివాసంగా కూడా ఎంచుకుంది. ఆ క్వార్టర్ ముఖ్యమంత్రి, ఎంపీ కవితకు అధికారిక నివాసంగా మారింది. 2018లో కేసీఆర్ రెండోసారి సీఎం అయిన తర్వాత అదే నివాసంలో కొనసాగారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండబోతున్న సమయంలో కేసీఆర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారిక భవనాలను ఖాళీ చేయాల్సిందే. ఇప్పటికే పలువురు మంత్రులు, ఓడిపోయిన ఎమ్మెల్యేలు ప్రభుత్వ అధికారిక భవనాలను ఖాళీ చేస్తున్నారు. క్యాంపు కార్యాలయాల్లోనే తమ సామాగ్రిని తరలిస్తున్నారు. సీఎం అధికారిక నివాసం ప్రగతి భవన్‌ను కూడా కేసీఆర్ ఖాళీ చేస్తున్నారు.

## డిఎంకె ఎంపి సెంథిల్ విపరీత వ్యాఖ్యలు

### గోమూత్ర రాష్ట్రాలు అంటూ ఉత్తరాదిపై విమర్శలు

**న్యూఢిల్లీ,డిసెంబర్5 :** ద్రవిడ మున్నేట్ర కళగం ఎంపీ డీఎన్‌వీ సెంథిల్ కుమార్ లోక్‌సభలో మంగళవారంనాడు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు హిందీ భాషా రాష్ట్రాలను 'గోమూత్ర' రాష్ట్రాలుగా అభివర్ణించారు. ఆ రాష్ట్రాల్లోనే బీజేపీ గెలుస్తుందని, దక్షిణాది రాష్ట్రాల్లోకాషాయ పార్టీకి గెలుపు ఉండదని అన్నారు. తమిళనాడులోని ధర్మపురి లోక్‌సభ నియోజకవర్గానికి సెంథిల్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లోక్‌సభలో జమ్మూ కశ్మీర్ బిల్లులపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందీ భాష మాట్లాడే ఉత్తరాది రాష్ట్రాలను గోమూత్ర రాష్ట్రాలుగా అభివర్ణించారు. ఈ రాష్ట్రాల్లోనే బీజేపీ విజయం సాధిస్తుంటుందన్నారు. హిందీ భాషా రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందిన నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.అయితే సెంథిల్ కుమార్ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి మీనాక్షి లేఖ ఖండించారు. ఎంపీ వ్యాఖ్యలు సమానత ధర్మాన్ని అవమానించడమేనని చెప్పారు. త్వరలోనే డీఎంకేకు గోమూత్రం వల్ల లాభాలు ఏంటో తెలుస్తాయన్నారు. దేశ ప్రజలు ఇలాంటి ద్వేషుల్ని సహించరని, తగిన గుణపాఠం చెబుతారని అన్నా రు.కాగా, గోమూత్ర రాష్ట్రాలంటూ డీఎంకే ఎంపీ సెంథిల్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ అధీర్ కుమార్ రంజన్‌ను మీడియా ప్రశ్నించినప్పుడు, అది వారి వ్యక్తిగత అభిప్రాయమన్నారు. పార్లమెంటులో ఎవరైనా వ్యక్తిగత అభిప్రాయాలు చెప్పినప్పుడు దాంతో తమకు సంబంధం ఉండదన్నారు. తాము గోమాతను గౌరవిస్తామని చెప్పారు.

## చిత్తూరు జిల్లాలో మిచౌంగ్ తుఫాను భీభత్సం

### భారీ వర్షాలతో పొంగుతున్న వాగులు

**చిత్తూరు,డిసెబర్5 :** చిత్తూరు జిల్లా తూర్పు మండలాల్లో మిచౌంగ్ తుఫాను భీభత్సం సృష్టిస్తోంది. ఎస్ఆర్ పురం, కార్వేటినగం, గంగాధర నెల్లూరు మండలాల్లో వర్షానికి వాగులు పొంగిపొర్లుతున్నాయి. సుమారు 15 గ్రామాలకుపైగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్టీఆర్ జలాశయంలో రెండు గేట్ల ద్వారా నీటిని బయటకు విడుదల చేశారు. కృష్ణాపురం జలాశయంలో ఒక గేటు ద్వారా అధికారులు నీటిని బయటకు విడుదల చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ంగాధర నెల్లూరు మండల పరివాహక ప్రాంతమైన నీవానదిలో వరద ప్రవాహం ఉధృతి అధికంగా ఉంది. రహదారి కొట్టుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్ఆర్ పేటకు వెళ్లే రహదారి వరదప్రవాహానికి కొట్టుకుపోవడంతో పలు గ్రామాల ప్రజలుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలకు వరి, ఇతర పంటలు నీట మునిగాయి. జిల్లా పడమటి మండలాల్లో జడి వానకు పొలాల్లోనే వరి మగ్గి మొలకెత్తుతుండంతో రైతన్నకు అపార నష్టం వాటిల్లింది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
06-12-2023
7

## విరాట్ కోహ్లీల రికార్డులపై కన్నేశాడు



టీమిండియా 360 డిగ్రీ ప్లేయర్‌గా పేరుగాంచిన సూర్య కుమార్ యాదవ్.. ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. అలాగే, టీ20 ఫార్మాట్‌లో సరికొత్త రికార్డులు నెలకొల్పే దిశగా దూసుకపోతున్నాడు. టీమిండియా తాజాగా సౌతాఫ్రికా టూర్‌కి సిద్ధమైంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన మహ్మద్ రిజ్వాన్, విరాట్ కోహ్లీల రికార్డులపై కన్నేశాడు. టీ20 క్రికెట్‌లో మెరుపు బ్యాటింగ్‌ను ప్రదర్శిస్తున్న సూర్యకుమార్ యాదవ్.. ఇప్పుడు రికార్డు హోల్డర్ విరాట్ కోహ్లీ ప్రత్యేక లిస్ట్‌లో చేరేందుకు సిద్ధమయ్యాడు. అంటే టీ20 క్రికెట్‌లో భారత్ తరపున అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన రికార్డు కింగ్ కోహ్లీ పేరిట ఉంది. విరాట్ కోహ్లీ 56 టీ20 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. ఈ రికార్డును సమం చేయడానికి సూర్యకుమార్ యాదవ్‌కు ఇప్పుడు 15 పరుగులు మాత్రమే కావాలి. సూర్య ఇప్పటికే 55 టీ20 ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1985 పరుగులు చేశాడు. క్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టీ20 మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ 15 పరుగులు చేస్తే, భారత్ తరపున అత్యంత వేగవంతమైన టీ20 క్రికెట్‌లో 2000 పరుగులు చేసి విరాట్ కోహ్లీ రికార్డును సమం చేయవచ్చు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన ఆటగాడిగా పాక్ ఆటగాడు బాబర్ ఆజం ప్రపంచ రికార్డు సృష్టించాడు. బాబర్ కేవలం 52 టీ20 ఇన్నింగ్స్‌ల్లోనే మొత్తం 2 వేల పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అలాగే 52 టీ20 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు పూర్తి చేసిన పాకిస్థాన్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ 2వ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఉన్నాడు. కింగ్ కోహ్లీ టీ20 క్రికెట్‌లో 56 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు చేశాడు.

## ఐపీఎల్ ఆడొద్దంటూ స్టార్ ప్లేయర్‌కు నోటీసులిచ్చిన ఇంగ్లండ్





ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17 వేలం కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19న దుబాయ్‌లో జరగనున్న వేలం ప్రక్రియ కోసం 1166 మంది ఆటగాళ్లు ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నారు. అయితే, ఈ జాబితాలో ఇంగ్లండ్ ప్రముఖ పేసర్ జోఫ్రా ఆర్చర్ పేరు కనిపించలేదు. జోఫ్రా గత సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరపున ఆడాడు. ఐపీఎల్ 2022 వేలంలో, ఆర్చర్ ఆర్చర్‌ను ముంబై ఫ్రాంచైజీ రూ. 8 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయం కారణంగా అతను ఐపీఎల్ సీజన్ 15 ఆడలేదు. ఫిట్‌నెస్ సమస్య కారణంగా, అతను సీజన్ 16లో కేవలం 5 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఈ కారణంగా, జోఫ్రా ఆర్చర్‌ను ఈ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ విడుదల చేసింది. అయితే వేలంలో కనిపిస్తాడని చెప్పుకొచ్చారు. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు సూచనల మేరకు జోఫ్రా ఆర్చర్ ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. జోఫ్రా ఆర్చర్ గత ఏడాది కాలంగా ఇంగ్లండ్ తరపున ఎలాంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. గాయం నుంచి కోలుకుంటున్న ఆర్చర్, ఇప్పుడు తన పనిభారాన్ని నిర్వహించడానికి %ఖూా% నుంచి వైదొలగాలని %జుజదీ% కోరింది. అంటే, ఐపీఎల్ ముగిసిన తర్వాత ఇక్కడ టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఆర్చర్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. అందుకే ఈసారి ఐపీఎల్ ఆడవద్దని జోఫ్రాకు సూచించింది. జోఫ్రా ఆర్చర్‌ను ముంబై ఇండియన్స్ 8 కోట్ల రూపాయలకు %ఖూా% 2022లో చేర్చుకుంది. ఇంగ్లండ్ క్రికెట్ తీసుకున్న ఈ నిర్ణయం తర్వాత జోఫ్రా ఆర్చర్ ఐపీఎల్ ఆడాలనుకున్నా ఆడలేదు. నిబంధనల ప్రకారం, ఓవర్సీస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో ఆడేందుకు ప్రతి క్రీడాకారుడికి బోర్డు నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) అవసరం. కాబట్టి ఆర్చర్ ఐపీఎల్ ఆడలేదు. కాగా, టీ20 క్రికెట్‌లో ఇంగ్లండ్‌కు జోఫ్రా ఆర్చర్ ముఖ్యమైన ఆటగాడిగా మారబోతున్నాడు. గాయం కారణంగా ఆర్చర్ ఈ ఏడాది వన్డే ప్రపంచకప్ ఆడలేకపోయాడు. దీంతో ఇంగ్లండ్ భారీ నష్టాన్ని చవిచూసింది. ఈ విధంగా త్వరలో జరగనున్న టీ-20 ప్రపంచకప్ నేపథ్యంలో ఇంగ్లండ్ 'నో ఐపీఎల్' అనే ప్రచారాన్ని అమల్లోకి తెచ్చింది. హ్యారీ బ్రూక్‌తో పాటు ఆదిల్ రషీద్, క్రిస్ వోక్స్ సహా 34 మంది ఆటగాళు ఐపీఎల్ వేలానికి రిజిస్టర్ చేసుకున్నారు.

## కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### కారు లోయలో పడి ఏడుగురు దుర్మరణం

**శ్రీనగర్,డిసెంబర్5:** జమ్మూ కశ్మీర్‌లోని గాందర్‌బల్ జిల్లా శ్రీనగర్-లెహ్ జాతీయ రహదారిపై మంగళవారం ఘోర ప్రమాదం జరిగింది. జోజిలా పాస్ వద్ద కారు లోయలో పడి ఏడుగురు టూరిస్టులు దుర్మరణం పాల్యయారు. సమాచారం తెలిసిన వెంటనే సోనామార్గ్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ంఘటన వివరాల ప్రకారం, ప్రమాద సమయంలో కారులో ఏడుగురు టూరిస్టులు, డ్రైవర్ ఉన్నారు. రోడ్డుపై దట్టమైన మంచు ఉండటంతో కారు స్కిడ్ అయి లోయలోకి పడినట్టు చెబుతున్నారు. మృతులంతా కేరళకు చెందిన వారిగా తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన కారు డ్రైవర్‌ను అజాద్ అహ్మద్ అవాన్‌గా గుర్తించారు. అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో స్కిమ్స్‌కు తరలిస్తున్నారు. గత నెలలో కూడా జమ్మూకశ్మీర్‌లోని దోడా సమీపంలో ఒక బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం పాలయ్యారు.

# డికాక్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రేడ్ చేసుకోనుందా?

ఐపీఎల్-2024 సీజన్ వేలానికి ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ సంచలనంగా మారింది. గుజరాత్ టైటాన్స? జట్టు కెప్టెన్ గా ఉన్న హార్దిక్ పాండ్యాను రూ.15 కోట్లకు ట్రేడింగ్ ద్వారా ముంబై ఇండియన్స్ దక్కించుకుంది. ఇప్పుడు తాజాగా మరో స్టార్ ప్లేయర్ ఫ్రాంచైజీ మారనున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికా వికెట్ కీపర్ బ్యాటర్, లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ ఓపెనర్ క్వింటన్ డికాక్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రేడ్ చేసుకోనున్నట్లు పలు రిపోర్టులు వెల్లడించాయి. అయితే, డికాక్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల ముగిసిన వన్డే ప్రపంచకప్ లో బ్యాటింగ్ లో దుమ్మురేపాడు. గత కొన్ని సీజన్ల నుంచి ఎస్ఆర్‌హెచ్‌కు సరైన ఓపెనింగ్ జోడి లేకపోవడంతో డికాక్‌ను దక్కించుకోవాలని సన్ రైజర్స్ చూస్తుంది. ఇప్పటికే లక్నోతో పాటు డికాక్‌తో కూడా ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం సంప్రదింపులు చేసినట్లు టాక్. కాగా ఐపీఎల్-2023 మినీ వేలంలో డికాక్‌ను రూ. 6.75 కోట్లకు లక్నో దక్కించుకుంది. ఐపీఎల్-2024 సీజన్‌కు కూడా అతడినికి లక్నో రిటైన్ చేసుకుంది. ఇప్పటి వరకు 96 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన డికాక్.. 2907 రన్స్ చేశాడు. టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్ ఇచ్చిన డికాక్.. కేవలం టీ20ల్లో మాత్రమే ఆడుతున్నాడు. కాగా ఐపీఎల్-2024కు సంబంధిచిన వేలం పాట డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా జరుగబోతుంది.





## ఆ ముగ్గురే సన్‌రైజర్స్ టార్గెట్..


క్రికెట్ ఫ్యాన్స్ అందరూ కూడా ఐపీఎల్ 2024 వేలంపైనే దృష్టి పెట్టారు. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా ఈ మినీ వేలం జరగనుండగా.. ఇందుకోసం బీసీసీఐ ఏర్పాట్లు వేగంగా చేస్తోంది. ఇక 1166 మంది ప్లేయర్లు తమ పేర్లను వేలంలో రిజిస్టర్ చేసుకున్నారు. అలాగే ఇందులో నుంచి 77 మంది ప్లేయర్స్‌ను ఫ్రాంచైజీలు కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. సన్‌రైజర్స్ జట్టు ఈసారి వేలంలో ముగ్గురు కీ ప్లేయర్స్‌ను కొనుగోలు చేయడమే టార్గెట్‌గా పెట్టుకుంది. ఒకవేళ అదే జరిగితే సన్‌రైజర్స్ హైదరాబాద్ పవర్‌ఫుల్ జట్టు కావడం పక్కా. 2023 ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన కనబరిచిన సన్‌రైజర్స్.. ఆ ఏడాది అత్యధిక డబ్బులతో కొనుగోలు చేసిన పలువురు ప్లేయర్స్‌ను విడిచిపెట్టింది. ఈ క్రమంలోనే జట్టులో 6 స్థానాలు మిగిలున్నాయి. ఇందులో విదేశీ ప్లేయర్స్ కోసం 3 స్థానాలు ఉండగా.. ఆ స్లాట్స్ కోసం ముగ్గురిపై టార్గెట్ పెట్టుకుంది కావ్య పాప, సన్‌రైజర్స్ యాజమాన్యం. కోట్లైనా సరే.. తగ్గేదేలే అంటూ కాసుల వర్షం కురిపించేందుకు హైదరాబాద్ సిద్ధమైంది. వన్డే ప్రపంచకప్‌లో 3 శతకాలతో రెచ్చిపోయిన రచిన్ రవీంద్ర.. అటు బ్యాట్స్‌మెన్‌గా.. ఇటు బౌలర్‌గా రెండు బాధ్యతలు చేయగలడు. ఆల్‌రౌండర్ పాత్రకు సరిగ్గా సరిపోతాడు. దీంతో సన్‌రైజర్స్ రచిన్‌పై కన్నేసింది. ట్రావిస్ హెడ్ విధ్వంసకర ఓపెనర్ మాత్రమే కాదు.. మ్యాచ్‌ను ఈజీగా మలుపు తిప్పగలడు. వరల్డ్‌కప్ ఫైనల్‌లో భారత్‌పై అద్భుత సెంచరీ చేసిన విషయం తెలిసిందే. శ్రీలంకన్ మిస్టరీ స్పిన్నర్ వానిందు హసరంగా కోసం కూడా సన్‌రైజర్స్ పోటీ పడుతోంది. జట్టుకు లెగ్ స్పిన్నర్ సమస్య ఉండటంతో.. కచ్చితంగా వేలంలో కాసులు కురిపించడం ఖాయం.

# మిచౌంగ్ తుఫాన్ ప్రభావం

### పలు జిల్లాల్లో భారీ వర్షాలకు ఛాన్స్

### అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్5:** మిచౌంగ్ తుఫాను తీరం దాటి ముంచుకొస్తున్న తరుణంలో.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలంగాణకు హెచ్చరికలు జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ముఖ్యంగా.. మంగళ, బుధవారాల్లో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు పడే వీలుందని.. జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, జనగామ, నల్గొండ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని వెల్లడించింది. నేపథ్యంలోనే.. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రెండు జిల్లాలకు ఒక్కోటి చొప్పున ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని పంపాలని పేర్కొంది. మంగళ, బుధవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. భద్రాద్రి, ములుగు జిల్లాలకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నాం. ఇప్పటికే నిండిన చెరువులకు గండ్లు పడకుండా వెంటనే చర్యలు చేపట్టాలి. లోతట్టు ప్రాంతాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర విపత్తు నిర్వహణశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా భారీ ఆయా జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. నీటిపారుదల, విపత్తు నిర్వహణ, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ శాఖలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇదే సమయంలో సీఎల్పీ నేత రేవంత్ రెడ్డి కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో మిచౌంగ్ తుఫాను ప్రభావంపై ఐఎండీ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో.. అధికారులు వెంటనే అలర్ట్ అవ్వాలన్నారు. వరి ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని.. ఏజెన్సీ, లోతట్టు ప్రాంతాల్లో జన జీవనానికి ఇబ్బంది కలుగకుండా చూడాలని.. అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.



# ఆర్టీసీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం

### ఒకే గొడుకు కిందకు అన్ని సేవలు

### నల్సాఫ్ట్ సంస్థతో ఆర్టీసీ ఒప్పందం

**హైదరాబాద్,డిసెంబర్5:** ప్రయాణీకులకు మెరుగైన, సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు గాను టీఎస్ఆర్టీసీ తాజాగా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతమున్న అత్యాధునిక సాంకేతికను వినియోగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎంటర్‌ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ ప్రాజెక్ట్ అమలుతో ఆధునికీకరణ వైపు దిశగా ముందడుగు వేసింది. డిజిటలైజేషన్ ఆవశ్యకతను గుర్తించి, ఈఆర్పీ ప్రాజెక్టులో భాగంగా సెంట్రలైజ్డ్ ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అందుకు నల్సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సంస్థతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్ బస్ భవన్‌లో సంస్థ ఉన్నతాధికారులతో కలిసి.. టీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. సందర్భంగా వీసీ సజ్జనార్ మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీ సంస్థ సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈఆర్పీ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు వెల్లడించారు పది నెలల వ్యవధిలో ఈ ప్రాజెక్టుని అమల్లోకి తెచ్చాం. సమర్థవంతమైన ఆదాయ నిర్వహణ, వ్యయ నియంత్రణ కోసం సకాలంలో చర్యలకు సీఐఎస్ ప్రాజెక్ట్ దోహదపడుతోంది. అలాగే.. కేంద్రీకృత సమగ్ర డేటా లభ్యత, భద్రతతో పాటు మానవశక్తి వినియోగాన్ని అందిస్తుంది. అంతేకాదు.. ఆపరేషన్లపై కేంద్రీకృతం చేయడం, మార్గాలను క్రమబద్దీకరించడం, ఇంధన నిర్వహణ, వ్యక్తిగత స్టోర్‌లు, వర్క్‌షాపులు, ఆదాయ నిర్వహణ, పే రోల్ వంటి కార్యకలాపాల నిర్వహణలో.. రాష్ట్రంలోని అన్ని డిపోలు, జోన్లతో పాటు ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాలన్నింటినీ ఈఆర్‌పీ ఏకీకృతం చేస్తోంది. ఈ సేవల్ని వినియోగించుకోవడంలో దేశంలోని ఆర్టీసీల్లో టీఎస్ఆర్టీసీ మొదటిది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేశామని చెప్పుకొచ్చారు. నల్సాఫ్ట్ సీఈఓ నల్లూరి వెంకట్ మాట్లాడుతూ.. మెరుగైన సేవల్ని అందించేందుకు టీఎస్ఆర్టీసీతో భాగస్వామ్యం కావడం తమకు సంతోషంగా ఉందన్నారు. సమష్టి కృషి, అంకితభావంతో పని చేసి.. నిర్దేశించిన కాలానికే పూర్తి చేయగలిగామని చెప్పారు. ఆధునిక సాంకేతితను అందిపుచ్చుకోవడంలో టీఎస్ఆర్టీసీ ముందంజలో ఉందన్న ఆయన.. ఈ ప్రాజెక్టుని సకాలంలో పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావడంలో సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా.. 9 వేలకు పైగా బస్సులు, 50 వేల మంది ఉద్యోగులు కలిసిన టీఎస్ఆర్టీసీ ప్రతిరోజూ 35 లక్షల కిలోమీటర్ల నడుపుతూ సుమారు 45 లక్షల మంది ప్రయాణికులకు రవాణా సేవలు అందిస్తోంది. ఇంత విస్తృత నెట్వర్క్ కలిగి ఉన్న సంస్థ.. తాజా నిర్ణయంతో అన్ని సేవలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చింది.





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
06-12-2023


# కోహ్లీని కెప్టెన్సీ నుంచి నేను తప్పించలేదు



టీమిండియా రన్ మిషిన్ విరాట్ కోహ్లి కెప్టెన్సీ ఎపిసోడ్‌పై బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కోహ్లిని తాను సారథ్య బాధ్యతల నుంచి తప్పించలేదని దాదా మరోసారి క్లారిటీ ఇచ్చారు. విరాట్ టీ20 కెప్టెన్సీ నుంచి తప్పుకుంటానంటే, పరిమిత? ఓవర్ల ఫార్మాట్ నుంచి మొత్తం తప్పుకోవాలని మాత్రమే తాను సూచించాన్నాడు. అది కూడా కోహ్లి మంచి కోసమే అలా చెప్పానని ఆయన తెలిపాడు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఎదురైన ప్రశ్నకు స్పందిస్తూ గంగూలీ సమాధానం చెప్పారు. అయితే, 2021లో అనూహ్య పరిణామాల మధ్య విరాట్ కోహ్లి భారత జట్టు కెప్టెన్సీ పదవి నుంచి తప్పుకున్నాడు. తొలుత పరిమిత ఓవర్ల సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్న కోహ్లీ ఆ తర్వాత కెప్టెన్సీ నుం?చి పూర్తిగా తప్పుకున్నాడు. తనకు చెప్పకుండానే వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించారని అప్పట్లో కోహ్లి చేసిన కామెంట్స్ సంచలనం మారాయి. వన్డే కెప్టెన్సీ నుంచి తనను తప్పించడంలో అప్పటి బీసీసీఐ చీఫ్ గంగూలీ కీలక పాత్ర పోషించాడని విరాట్ పరోక్షంగా విమర్శించారు. వన్డే కెప్టెన్సీ నుంచి తప్పిస్తున్నట్లు తనకు ఫోన్ ద్వారా మాత్రమే చెప్పారని విరాట్ కోహ్లీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. కాగా, ఆ తర్వాత కూడా ఈ విషయంపై కోహ్లీ- గంగూలీ మధ్య పరోక్ష యుద్ధం కొనసాగింది. వీరిద్దరూ ఒకరికొరకు ఎదురుపడినప్పుడు కూడా మాట్లాడుకోలేదు.. ఐపీఎల్ 2023 సందర్భంగా వీరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కోహ్లి సారథ్య బాధ్యతల నుంచి దిగిపోయాక రోహిత్ శర్మ టీమిండియా కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అతని సారథ్యంలోనే భారత జట్టు ఇటీవల వన్డే ప్రపంచకప్‌లో ఆఖరి మెట్టుపై బోల్తా పడింది. అప్పటి వరకు అజేయ జట్టుగా ఉన్న టీమిండియా ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలై మూడోసారి వరల్డ్ కప్ గెలిచే సువర్ణావకాశాన్ని టీమిండియా చేజార్చుకుంది.

## ఆకట్టుకుంటున్న నితిన్, సిద్దు జొన్నలగడ్డ ఫన్ ఇంటర్వ్యూ



టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న తాజా చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్. వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. డిసెంబర్ 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నితిన్, వంశీ అండ్ శ్రీలీల టీం ఇప్పటికే ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా డీజే టిల్లు ఫేం సిద్దు జొన్నలగడ్డతో ఫన్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు నితిన్. ఈ ఇంటర్వ్యూ ప్రోమోను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఇవాళ ఇంటర్వ్యూ ఫుల్ వీడియోను రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన డేంజర్ పిల్లా, బ్రష్ వేసుకో పాటలతోపాటు టీజర్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి. ఈ చిత్రంలో యాంగ్రీ యంగ్ మ్యాన్ డాక్టర్ రాజశేఖర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని నితిన్ హోం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇందులో నితిన్ స్మగ్లర్‌గా కనిపించనున్నట్టు సమాచారం. నితిన్ మరోవైపు వెంకీ కుడుముల డైరెక్షన్‌లో ఇప్పటికే ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పై నవీన్ యేర్నేని, వై రవి శంకర్ సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. రీసెంట్‌గా టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ సైన్ చేసిన టీ షర్ట్‌ను నితిన్‌కు బహుమతిగా అందించగా.. నెట్టింట వైరల్ అవుతుందని తెలిసిందే. కామెడీ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ ప్రేక్షకులను ఎలా ఇంప్రెస్ చేస్తుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

## కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఇంటికి వెళ్లిన నాని



టాలీవుడ్ మూవీ లవర్స్‌తోపాటు నాని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం హాయ్ నాన్న. శౌర్యువ్ (డెబ్యూ డైరెక్టర్) డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో న్యాచురల్ స్టార్ నాని హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. నాని 30 (ఔజీనితి 30)గా తెరకెక్కుతున్న హాయ్ నాన్న డిసెంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో నాని అండ్ టీం ఇప్పటికే ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే అభిమానులతో సెషన్‌లో కూడా పాల్గొన్న నాని పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకున్నాడు. పాన్ ఇండియా స్థాయిలో ప్రమోషనల్ యాక్టివిటీస్‌పై ఫోకస్ పెట్టాడు నాని. ఇందులో భాగంగానే కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ ఇంటికెళ్లాడు. ఈ ఇద్దరూ బ్రేక్ ఫాస్ట్ టైంలో హాయ్ నాన్న సినిమాలతోపాటు పలు విషయాలపై చర్చించారు. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో సాగనున్న ఈ మూవీలో బేబి కియారా ఖన్నా నాని కూతురుగా నటిస్తోంది. ఇప్పటికే హాయ్ నాన్న నుంచి లాంఛ్ చేసిన టైటిల్ గ్లింప్స్, టీజర్, సాంగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ సమయమా సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. మ్యూజిక్ లవర్స్‌ను ఫుల్ ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రానికి మలయాళం కంపోజర్, హృదయం ఫేం హేశమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేఎస్ తెరకెక్కిస్తున్నారు.

## యష్ అభిమానులకు గుడ్‌న్యూస్

### ఆ రోజు సినిమా టైటిల్ ప్రకటన



'కేజీఎఫ్' సిరీస్ చిత్రాలతో దేశవ్యాప్తంగా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్నారు కన్నడ హీరో యష్. 'కేజీఎఫ్-2' తర్వాత ఆయన తదుపరి సినిమా కోసం దేశవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ చేయబోయే సినిమా ఎలా ఉంటుందోనని అందరిలో ఆసక్తి పెరిగింది. 'యష్-19' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా అప్‌డేట్‌ను అందించారు యష్. డిసెంబర్ 8న ఈ సినిమా టైటిల్ ప్రకటన ఉంటుందని తెలిపారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన దర్శకుడి వివరాలను యష్ వెల్లడించనప్పటికీ.. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వ బాధ్యతలను తీసుకోనున్నారని తెలిసింది. ప్రస్తుతం ఈ సినిమా లొకేషన్ సెర్చ్ కోసం యష్ శ్రీలంకలో పర్యటిస్తున్నట్లు సమాచారం.

## హృతిక్ రోషన్ లుక్ అదుర్స్



హృతిక్ రోషన్ తాజాగా నటిస్తున్న చిత్రం ఫైటర్ .. వన్ ఆఫ్ ది మోస్ట్ అవైటెడ్ సినిమాగా ఎన్నో అంచనాలు ఉన్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎదురు చూస్తున్నారు. సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అనిల్ కపూర్, దీపికా పదుకొనే ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా వయాకామ్ 18 స్టూడియోస్-మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్త నిర్మిస్తుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి హృతిక్ లుక్‌ను, క్యారెక్టర్ డిటెయిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. హాలీవుడ్ చిత్రం టాప్ గన్ తరహాలో మన దేశం నుంచి మొట్టమొదటి సారిగా ఎవియేషన్ జానర్‌లో రూపొందుతున్న ఈసినిమాలో ఆయన ఎయిర్ డ్రాగన్స్ విభాగంలో స్క్వాడ్రన్ లీడర్ షంషేర్ పఠానియా (పాటీ)గా అనే స్క్వాడ్రన్ పైలట్ పాత్రలో కనిపించబోతున్నాడు.

## 'హరోం హర' నా మలుపు తిప్పింది




మామామశ్చీంద్ర తర్వాత సుధీర్ బాబు నటిస్తున్న చిత్రం 'హరోం హర'. పాన్ ఇండియాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదల అవగా ప్రేక్షకుల నుంచి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. 7 రోజుల్లోనే 10 మిలియన్ వ్యూస్ సాధించి యూట్యూబ్?లో ట్రెండింగ్‌లో నిలిచి సుధీర్‌బాబు ఈసారి తప్పనిసరిగా భారీ హిట్ కొడుతాడనే నమ్మకాన్ని ఇచ్చింది. ఈక్రమంలో టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించి మీడియాతో చిట్‌చాట్ చేశారు. శ్రీసుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ పతాకంపై సుమంత్ నాయుడు నిర్మిస్తున్న ఈ సినిమాను గతంలో 'సెహరి' అనే చిత్రాన్ని డైరెక్ట్ చేసిన జ్ఞానసాగర్ దర్శకత్వం వహిస్తున్నారు. 'రెడ్, నేల టికెట్టు' సినిమాల్లో కథానాయికగా చేసిన మాళవిక శర్మ ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నది. ఈ సందర్భంగా మీడియాతో సుధీర్‌బాబు మాట్లాడుతూ 'బడ్జెట్ విషయంలో ఎక్కడా తగ్గకుండా నిర్మాతలు ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని, డైరెక్టర్ నన్ను సరికొత్తగా ప్రజెంట్ చేశాడని, నా నట విశ్వరూపం చూస్తారని అన్నారు.

## ఐపీఎల్ లో రూ.10 కోట్లకు పైగా ధర పలికే స్టార్ ప్లేయర్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్-17 కోసం ఈ నెల 19వ తేదీన ఆక్షన్ జరగనుంది. అయితే, ఈ వేలంలో కొత్త రికార్డులు బద్దలయ్యే ఛాన్స్ కనిపిస్తుంది. అన్ని ఫ్రాంచైజీలు ఇప్పటికే తమ ఆటగాళ్లను విడుదల, రిటైన్ చేసుకున్న వారి జాబితాను పంపించాయి. రాబోయే 2024 సీజన్ లో ఇరు జట్లకు రూ.100 కోట్ల పారితోషికం అందనుంది. ఇక, రాబోయే వేలంలో రూ.10 కోట్లకు పైగా దక్కించుకునే ఐదుగురు విదేశీ స్టార్ ఆటగాళ్లు వీరే.. అయితే, ఈ ఏడాది జరిగిన ప్రపంచకప్ లో ఆస్ట్రేలియా కప్ సాధించడంలో ట్రావిస్ హెడ్ కీలక పాత్ర పోషించాడు. అతడి ధనాధన్ ఇన్నింగ్స్ తో హెడ్ ను దక్కించుకునేందుకు పలు జట్లు పోటీ పడే అవకాశం ఉంది. ఈ సీజన్ ఐపీఎల్ వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు ట్రావిస్ హెడ్ ను దక్కించుకోవాలని చూస్తున్నాయి. ఇక, ప్రపంచకప్ లో న్యూజిలాండ్ తరపున అత్యుత్తమ ప్రదర్శన చేసిన రచిన్ రవీంద్రను సైతం దక్కించుకునేందుకు ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టి పెట్టాయి. రచిన్ బాగా బౌలింగ్ కూడా చేస్తుండటంతో అతడి కోసం ఫ్రాంచైజీలు పోటీ పడే ఛాన్స్ ఉంది. ఇక, మిచెల్ స్టార్క్ చాలా కాలం తర్వాత మళ్లీ ఐపీఎల్ లో వేలానికి వస్తున్నాడు. స్టార్క్ చివరి సారిగా 2015లో ఆర్సీబీ తరఫున ఆడాడు. అదే ఫ్రాంచైజీ నుంచి స్టార్క్ కు ఎక్కువ బిడ్లు వచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరు ఫ్రాంఛైజీ ఈ అనుభవజ్ఞుడైన బౌలర్ కోసం పోటీ పడే ఛాన్స్ కూడా ఉంది. మరో వైపు జోఫ్రా ఆర్చర్ ను ముంబై ఇండియన్స్ వదులుకోవడంతో స్టార్క్ ను దక్కించుకోవడానిక ట్రై చేస్తుంది. అలాగే, వరల్డ్ కప్ లో సౌతాఫ్రికా తరపున అద్భుతంగా రాణించి 20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించిన ఈ స్టార్ బౌలర్ డిసెంబర్ 19న దుబాయ్ లో జరిగే వేలంలో మోస్ట్ వాంటెడ్ పేసర్ గా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అలాగే, న్యూజిలాండ్ కు చెందిన మరో స్టార్ ప్లేయర్ డారిల్ మిచెల్ సాలిడ్ ను సైతం దక్కించుకోవడానికి పలు ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నాయి. అతని బ్యాటింగ్ పవర్ తో ధనాధన్ ఇన్నింగ్స్ తో రెచ్చిపోతాడు. దీంతో పాటు మిచెల్ బౌలింగ్ కూడా చేస్తాడు.. ఫీల్డింగ్ కూడా అద్భుతంగా చేస్తుండటంతో అతడ్ని దక్కించుకునేందుకు పోటీ గట్టిగానే ఉంటుంది.

## నేనలా మాట్లాడలేదు : కృతి సనన్



జాతీయ పురస్కార గ్రహీత కృతి సనన్ ట్రేడింగ్ మాధ్యమాలను సపోర్ట్ చేస్తున్నారంటూ ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే! బాలీవుడ్ టాక్‌షో కాఫీ విత కరణ్‌లో ఆమె ట్రేడింగ్ మాధ్యమాలను ప్రోత్సహించారని పలు కథనాలు వచ్చాయి. దీనిపై వివరణ ఇస్తూ కృతి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. 'కొన్ని మీడియా సంస్థలు నేను మాట్లాడని వాటిని ప్రచారం చేశాయి. ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లతో నాకు అనుబంధం ఉందని రాశారు. అవన్నీ పూర్తిగా అవాస్తవం. నేను ఈ అంశంపై ఎప్పుడూ మాట్లాడలేదు. ఇలాంటి తప్పుడు కథనాలు, నివేదికలపై నేను చట్టపరమైన చర్యలు తీసుకున్నాను. లీగల్ నోటీసులు జారీ చేశాను. ఇలాంటి తప్పుడు రిపోర్టుల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాను' అంటూ ఇనస్టా స్టోరీలో పోస్ట్ చేశారు. మిమి చిత్రం తన నటనకుగానూ ఉత్తమ నటిగా ఈ ఏడాది జాతీయ అవార్డును అందుకున్న కృతిసనన. ఇటీవల 'గణపథ్: ఎ హీరో ఈజ్ బోర్న్'తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో మూడు సినిమాల్లో నటిస్తున్నారు. అలాగే 'దో పత్తి' అనే చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066